స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 123 : : హైదరాబాద్, శనివారము 13 - 5 - 1961 4 పేజీలు 7 నయాపైసలు

మూడో ప్రణాళికకు 1650 కోట్లు పన్నువసూళ్లు జరగాల్సిందేనని శ్రీ మురార్జీ

మద్రాస్, మే 12

తృతీయ ప్రణాళికకోసం మన దేశంలోనే సేకరించుకోవలసిఉన్న మొత్తాన్ని సేకరించుకోడంలో కష్టం ఉండదని కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి హిందూస్థాన్ కామర్స్ ఛేంబర్ సమావేశములో అన్నారు. పన్నులద్వారా రు. 1650 కోట్లు సేకరింపబడాల్సిందే, సందేహములేదంటూ ఆయన ఇలా అన్నారు: "ఈ సేకరణ జరుగదనుకుంటే ప్రణాళికను తగ్గించుకోవాలె. అది ఇష్టం ఉండదు. అలా మీరు కోరకూడదు కూడా. ఒకవేళ కోరినా నేను అంగీకరించను."

జి.వి.రెడ్డి అండ్ కో రిజిస్టర్డ్
గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా
సుప్రసిద్ధ ఆయుర్వేద మహౌషధ బొబ్బిలి
లభించును
కేటలాగు సలహా ఉచితం
సర్వమహావ్యాధులకు అత్యుత్తమ చికిత్స
"భ్రాంతి: చెర్యాల, వరంగల్ జిల్లా."

జెనీవా సమావేశానికి లావోస్ ప్రతినిధివర్గ సమస్యపై ప్రతిష్టంభన

యుద్ధ విరమణ అమల్లో ఉన్నట్లు నివేదిక అందినప్పటికీ జాప్యం

"రవీంద్ర భారతి" నేషనల్ థియేటరుకు యీనెల 11 న ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం. రవీంద్రుని చిత్రపటాన్ని గవర్నర్ శ్రీ సచార్ ఆవిష్కరించారు.

పాక్ వలస రాజ్యతత్వం మీద తిరుగుబాటు

ఫక్తూనిస్తాన్ స్వాతంత్ర్యోద్యమ విజయాన్ని కోరుతూ ఆఫ్గన్ ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మే 12

అనాగరకమైనపాకిస్తాన్ వలసరాజ్య తత్వానికి వ్యతిరేక ముగాఫక్తూనిస్థాన్ స్వాతంత్రోద్యమం సాగుతున్నదనీ అందుకే ఉత్తర ఫక్తూనిస్థాన్ ప్రాంతములో పాకిస్థాన్ సైనికదళాలు కేంద్రీకరింపబడి దురాక్రమణలు చేస్తున్నాయనీ అఫ్గనిస్థాన్ ప్రధాని సర్దార్ మహ్మదుదావూదు నేడొక ప్రకటనలో వెల్లడించాడు.

పాకిస్తాన్ పరిపాలకులలో అఫ్గనిస్థాన్ తీవ్ర పరిస్థితుల్ని కల్పిస్తున్నదంటూ యిటీవల పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ కావించిన ఆరోపణలను యీ ప్రకటనలో సర్దార్ దావూద్ ఖండించాడు. దావూద్ ప్రకటన కాబూల్‌లో విడుదలైంది. దాన్ని న్యూఢిల్లీలోని అఫ్గనిస్థాన్ రాయబార కార్యాలయం వారు యిక్కడ కూడా విడుదల చేశారు.

ఫక్తూనిస్థాన్ ప్రజలు తమకు పాకిస్తాన్ శత్రువుగా భావిస్తున్నారని సర్దార్ దావూద్ అన్నాడు. ఫక్తూనిస్థాన్ ప్రాంతంలో పాక్ సైనికులు ఎన్నో గ్రామాల నేలమట్టం కావించి స్థానికస్వాతంత్ర్యోద్యమ నాయకుల్ని హింసించారని దావూద్ పేర్కొన్నాడు. ఫక్తునిస్థాన్ ఉద్యమం నిర్మిరోధకమైన సహజమైన హక్కుకు సంబంధించినదని అఫ్గనిస్థాన్ ప్రభుత్వము భావిస్తున్నదనీ అందువల్ల తోటి సోదరులకు సాయపడకుండా ఉండజాలదనీ కూడా సర్దార్ దావూద్ ప్రకటించాడు. ఫక్తూన్లు విజయంపొందడము ఖాయమనే అఫ్గనిస్థాన్ విశ్వసిస్తున్నదని దావూద్ అన్నాడు.

ఇద్దరి శరీరాలనుండి రు. 20 వేల నల్లమందు

ఇందోర్, మే, 12

నల్లమందునుదొంగతనముగా రవాణాచేయు ఒక నూతన పద్ధతి యిచట కనుగొనబడింది. ఈ దొంగ వ్యాపారంలో నిమగ్నమైనమూక తమ శరీరాలపై నల్లమందును అంటించుకొని కస్టమ్స్ పోస్టులలో పట్టు బడకుండా వెళ్ళివారట.

ఈ మధ్యే యిచట బొంబాయి, అగ్రా రోడ్డు సమీపాన మంచిదుస్తులు ధరించిన యిద్దరు వ్యక్తులను పోలీసు అరెస్టు చేసింది. వారు ధరించిన ఆ మంచి దుస్తులే పోలీస్ వారిని అనుమానించుటకు కారణమైనవని, వారి చర్మము నుండి రు. 20,000 విలువగల నల్లమందు తీయబడిందని, దానిని తీయుటకు మూడు సహాయంతో మిక్కిలి కష్టపడాల్సి వచ్చిందని, ఈ విధమైన నల్లమందు రవాణా పద్ధతి చాలా కాలమునుండి జరుగుచుండినదని, దీనివల్ల ఆ ముఠాకు చెందినవారు ధనవంతులయ్యారని కూడా తెలిసింది

గ్రామాధికార్ల సమస్య పరిశీలనకు కమిటీ

త్వరలో నియమించనున్నట్లు ఉపముఖ్య మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మే 12

గ్రామాధికారుల వేతనాలు, వారిస్థాయిని గురించిన విషయాలను పరిశీలించి నివేదించేందుకు రాష్ట్రప్రభుత్వం త్వరలో ఒక కమిటీని ఏర్పాటు చేయగలదని ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి యీవేళ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

గ్రామాధికారుల వారసత్వపు హక్కును గురించి ఇటీవలి సుప్రీంకోర్టుతీర్పుద్వారా ఏర్పడిన పరిస్థితిని పరిశీలించేందుకు కూడా యీ కమిటి పనిచేస్తుందంటూ శ్రీ రంగారెడ్డి యీ కమిటీలో ప్రభుత్వ అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.

నియమింపబడిన తరువాత 4 నెలలలో నివేదిక సమర్పించాల్సిందిగా యీ కమిటీని ప్రభుత్వం కోరుతుంది

రాష్ట్రంలోని మూడు ప్రాంతాల గ్రామాధికారుల సంఘాల ప్రతినిధులూ నేడు ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డిని కలిశారు. వీరు గ్రామాధికారుల సమస్యలను చర్చించినప్పుడు ప్రభుత్వ ఉన్నతకార్యదర్శి, రెవెన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు, రెవెన్యూశాఖ కార్యదర్శి, కొందరు జిల్లా కలెక్టర్లు కూడా హాజరయ్యారు.

ఈ చర్చల ఫలితంగా జమాబందీకి హాజరు కాని గ్రామాధికారులు రాజీనామా ఇచ్చిన వారు తిరిగి పనుల్లోకి ప్రవేశించేట్లు, భర్తరఫ్ చేయబడిన వారిని తిరిగి పనుల్లోకి తీసుకొనేట్లు అంగీకారం కుదిరినట్లు శ్రీ కె. వి. రంగారెడ్డి వెల్లడించారు.

రాష్ట్రము మొత్తం మీద 36 వేల మంది గ్రామాధికారులు, 48 వేల గ్రామ సిబ్బంది ఉన్నారు. ఇప్పుడు వీరి వేతనాలకై 1.6 కోట్లు వెచ్చింపబడుతున్నది. గ్రామాధికారుల డిమాండ్లు పాటింపబడితే వేతనాల ఖర్చు 7 కోట్లకు పెరుగుతుంది. జమాబందీ ద్వారా గ్రామాధికారులు వసూలుచేస్తున్న శిస్తు 8 కోట్లు ఉంటున్నది.

ఆంధ్ర ప్రాంతములోని గ్రామాధికారులు వేతనాల ప్రాతిపదిక మీద తెలంగాణాలోని గ్రామాధికారులు కమిషన్ ప్రాతిపదిక మీద పనిచేస్తున్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రప్రభుత్వము నిర్ణయము తీసుకొనే వరకూ ప్రస్తుతము సంక్రమింప వలసిఉన్న గ్రామాధికారుల వారసత్వపు కేసులు నిలిపివేయవలసిందిగా ఉత్తర్వు చేసినట్లు మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి వెల్లడించారు.

జమీందార్లకు రు.670 కోట్ల పరిహారం

ఇంతవరకు రు. 164 కోట్లు చెల్లించడినవట

న్యూఢిల్లీ, మే 12

జమీందార్లను రద్దుపరచుటకు మొత్తము రు. 670కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని, గత మార్చి మాసాంతము వరకు రొక్క రూపములోను, బాండ్ల రూపములోను జమీందార్లకు పరిహారంగా దాదాపు రు. 164 కోట్లు చెల్లింపబడినవని వచ్చే రెండు మూడుసంవత్సరాలలో మిగతా పరిహారము బాండ్ల రూపములో చెల్లింపబడుతుందని అధికారవర్గాలు తెలిసింది. పరిహారము చెల్లించుటలో జాప్యమగుటకు కారణము పరిహార నిర్ణయము చేయుటలో ఆలస్యమగుటేనట గత రెండు మూడు సంవత్సరాలనుండి పరిహారాన్ని శీఘ్రముగా నిర్ణయించి చెల్లించుటకు రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకొనుచున్నారని తెలిసింది.

బండారునాయకే హత్య కేసు:

బుద్ధరక్షిత, జయవర్ధనే సోమారమాలకు ఉరి శిక్షలు

కొలంబో, మే 12

సిలోన్ మాజీ ప్రధాని కీ. శే. బండారనాయకేను హత్య చేయుటకు కుట్రపన్నిన బుద్ధరక్షిత థెరోను 1961 జూన్ 20న ఉరితీయుటకు నేడు శిక్ష విధింపబడింది. హెచ్.వి. జయవర్ధనె. సోమా రామా థెరో, అను యిద్దరిని కూడా 21 న, 22 న, ఉరి తీయాలని శిక్ష విధించబడింది.

తుది క్షణంలో ముద్దాయిలు ముగ్గురూ తాము కావించిన ప్రకటనల్లో తమకేమీ తెలియదని పేర్కొన్నారు. శిక్షలు ప్రకటింపబడిన వెంటనే ముద్దాయిలకు అరదండాలు తగిలించబడ్డాయి.

తనకు విధింపబడిన శిక్షను గురించి బుద్ధరక్షిత థెరో అపీలు దరఖాస్తు పెట్టుకున్నాడు. మిగిలిన ఇద్దరూ కూడా క్రిమినల్ అపీల్ కోర్టుకు దరఖాస్తులు పెట్టుకుంటారట.

1959 సెప్టెంబర్ 25 న సిలోన్ ప్రధానిగా ఉన్న బండారునాయకేను సోమారమా థెరో కాల్పులకు గురిచేసి హత్యచేశాడు ఈ హత్యకై బుద్ధరక్షిత థెరో, జయవర్ధనేలు అతనిని ప్రోత్సహించినట్లు వీరు ముగ్గురూ కలిసి బండారునాయకే హత్యకు కుట్ర చేసినట్లు ప్రాసిక్యూట్ కథనం

బుద్ధరక్షిత థెరో తన ప్రకటనలో తానెట్టి కుట్రలోనూ పాల్గొలేదనీ తానే కుట్రకు గురయ్యానని పేర్కొన్నాడు. జయవర్ధనే తన ప్రకటన ప్రతిని తన కుటుంబానికి అందజేయాల్సిందిగా కోరాడు. సోమారమా థెరో తాను బండారు నాయకేను కాల్చలేదనీ అతనిపై కాల్పులకు ప్రయోగించిన రివాల్వరును కేవలము క్రిందపడిఉంటే తీసుకున్నాననీ చెప్పాడు

వీరు ముగ్గురూ కూడా తాము రాజకీయంగా మార్క్సిస్టు వ్యతిరేకులమని ప్రకటించారు.

ఇప్పుడు వీరి ప్రకటనలూ కేసు నివేదికా కలిపి గవర్నర్ జనరల్ గుణతిలకేకు పంపబడుతాయి.

బండారు నాయకే హత్యకేసును సిలోన్ సుప్రీం కోర్టు 51 దినాలు విచారించింది. సాక్ష్యాల రికార్డు 8 వేల పేజీలుంది.

బంజారాహిల్స్‌లో లక్ష ఖర్చుతో రవీంద్ర మందిరనిర్మాణం

హైదరాబాదు, మే 11

గుజరాత్ గవర్నర్ మెహిదీ నవాజ్ జంగ్ భవనానికి సమీపంగా బంజారాహిల్సులో లక్షరూపాయల ఖర్చుతో "టాగూర్ మందిరం" నిర్మించడానికి తలపెట్టబడినట్లు రాష్ట్ర ఆర్కిటెక్టు ఫయాజుద్దీన్ నేడు తెలిపారు. 1938 లో హైదరాబాద్‌కు వచ్చిన నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్‌తో బసచేసిన రవీంద్రనాథ టాగూర్ హైదరాబాద్‌లోనే స్థిరపడిపోవాలని కోర్కె వెల్లడించారట. హైదరాబాద్‌లోని మత వైవిధ్యం, ప్రజల ఐకమత్యం, సంప్రదాయకమయిన అధితి సత్కారాలకు రవీంద్రుడు సంతుష్టుడయ్యాడట.

శాంతినికేతన్ విశ్వభారతి విశ్వవిద్యాలయం నిధుల వసూళ్ళకై అప్పట్లో రవీంద్రుడు హైదరాబాద్ వచ్చి ఉన్నారు.

కారు- రైలు ఢీకొని ముగ్గురి మరణం

గుంటకల్లు, మే 12

గుంటూరు సబ్- జడ్జి శ్రీ జి ఎల్. రెడ్డి, గుత్తి తాలూకా పెద్దపడుగూరు గ్రామ భూస్వామి శ్రీ ఎల్. శ్రీరామరెడ్డి ప్రయాణం చేస్తున్న కారు మే 11 వ తేదీ ఉదయం జక్కలచెరువు- వన్నదొడ్డి స్టేషన్లమధ్య కాపలాలేని ఒక రైలు గేటుదగ్గర గూడ్సుబండితో ఢీకొనటంమూలముగా అక్కడికక్కడే ఇరువురూ మరణించినట్లు తెలిసింది. శ్రీ జి. ఎల్. రెడ్డి కారును నడుపుతున్నారు. కారులో వున్న ఇతరులు- గుత్తి లండన్ మిషన్ ఉన్నతపాఠశాల వ్యవసాయశాస్త్రోపదేశకుడు శ్రీ డి. హనుమంత రెడ్డి. గుత్తి గ్రామమునసబు శ్రీ జయరామరెడ్డి తీవ్రమైన గాయాలకు గురయ్యారు దర్యాప్తు జరుగుచున్నది. శ్రీహన్మంత రెడ్డి తరువాత మరణించారు.

థాయి, కాంబోడియా ప్రతినిధి వర్గాలు మినహా అన్నిరాజ్యాలరాక

14రాజ్యాల సమావేశతేదీపై బహుశా నేడు నిర్ణయం

జెనీవా, మే 12

లావోస్ సమస్యా పరిష్కారాన్ని ఉద్దేశించి నేడు ప్రారంభము కావలసిఉన్న 14 రాజ్యాల అంతర్జాతీయ సమావేశం నేడు జరుగలేదు. సమావేశం ఎప్పుడు జరిగేది రేపు తేలవచ్చని రష్యా విదేశాంగమంత్రి గ్రోమికో, బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డు హోంలు ఈ రాత్రి ప్రకటించారు.

జెనీవా సమావేశ ప్రారంభ తేదీ తెలియడానికి రేపటివరకా, లేదా ఆదివారంవరకు ఆగాల్సివస్తుందా అని ఒక విలేఖరి ప్రశ్నింపగా గ్రోమికో, హోంలు అంత నిరాశ అక్కర లేదన్నారు.

జెనీవా సమావేశంలో పాల్గొనవలసిన లావోస్ ప్రతినిధివర్గం విషయమై అంగీకారం కుదిరిందా అన్న ప్రశ్నకు గ్రోమికో తానూ లార్డు హోం యీ విషయంలో మాట్లాడుకున్నామన్నాడు. ఇంకా వివరాలకై విలేఖరులు ప్రయత్నించగా గ్రోమికో అవకాశం ఇవ్వలేదు.

కాంబోడియా అధిపతి ప్రిన్స్‌నరోదమ్ సిహనౌక్ జెనీవా సమావేశములో పాల్గొడానికై ఆదివారం బయలుదేరుతున్నాడు.

లావోస్‌లో యుద్ధవిరమణ అమలు జరుగుతున్నట్లే తాము గమనించి సంతృప్తిని వెల్లడించినట్లు లావోస్ కమీషన్ జెనీవాకు నివేదించిందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

అయితే లావోస్ కమీషన్ పంపిన నివేదికాంశాలు ఏమిటోమాత్రం వివరముగా తెలియరాలేదు.

లావోస్ కమీషన్ నుండి చేరిన దనుకొంటున్న నివేదిక దృష్ట్యా యీ ఉదయం లార్డుహోం, అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్కులు సమావేశమై చర్చించుకున్నారు. పిమ్మటనే లార్డుహోం, గ్రోమికోల సమావేశం జరిగింది. వారిరువురూ సమావేశమైన అనంతరం జెనీవా సమావేశ ప్రారంభ తేదీ ఇంకా తేల్చబడలేదని విలేఖరులకు వెల్లడించారు.

లావోస్‌లో ఇదమిత్థంగా యుద్ధ విరమణ అమలు జరుగుతున్నట్లు స్పష్టపడితేనేతప్ప జెనీవా సమావేశం ప్రారంభం కాదని బ్రిటన్, అమెరికాలు నిశ్చయ పరుచుకున్నాయి.

జెనీవాకు శ్రీ మీనన్ చేరిక

భారత ప్రతినిధివర్గ నాయకుడు రక్షణమంత్రి అగు శ్రీ వి.కె. కృష్ణ మీనన్ యీవేళ బొంబాయి నుండి జెనీవా చేరారు.

విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ సమావేశం విజయవంతము కాగలదని తానాశిస్తున్నానని శ్రీ మీనన్ అన్నారు. విమానాశ్రయంలో శ్రీ మీనన్‌ను అమెరికా అధ్యక్షుని ప్రత్యేకప్రతినిధి హారిమన్, బ్రిటిష్ ప్రతినిధివర్గ ఉపనాయకుడు మాల్కం మెగ్డోనాల్డులు కలిశారు, లావోస్ కమిషన్‌నుండి నివేదికఅందిందనీ, అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్, శ్రీ మీనన్‌ను కలవడానికి ఆతురతపడుతున్నాడనీ హారిమన్ శ్రీ మీనన్‌తో చెప్పారు

లావోస్‌లో పరిస్థితి కొంతకొంతగా స్థిరపడుతున్నట్లు గత రాత్రి లావోస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ సమరసేన్ వియన్‌టైన్‌లో తెలిపారు. యుద్ధ విరమణ ఉల్లంఘనలను గూర్చిన ఆరోపణలపై ఆయన వ్యాఖ్యానించ నిరాకరించారు.

ఆలస్యానికి కారణం

జెనీవా సమావేశం నేడు ప్రారంభము కాకపోవడానికి లావోస్‌లో యుద్ధ విరమణ పరిస్థితి కారణంకాదనీ లావోస్ ప్రభుత్వం తరపున ఎవరు ప్రతినిధులుగా పాల్గొనాలన్న సమస్యయే లార్డుహోం, గ్రోమికోలమధ్య తేలవలసి ఉందనీ ఒక జెనీవా సమావేశ ప్రతినిధి పేర్కొన్నాడు. లార్డుహోం నేడు డీన్‌రస్క్‌తోనే కాక ఫ్రెంచి విదేశాంగ మంత్రి కౌంటీ డి మూర్విల్‌తో చర్చలు జరిపి పిమ్మట గ్రోమికోను కలిశాడు. ఇంకా కొన్ని దేశాల ప్రతినిధివర్గాలు రాకపోవడం కూడా ఆలస్యానికి హేతువేనని ఆప్రతినిధి అన్నారు.

థాయిలాండు దృక్పథం

లావోస్‌లో యుద్ధవిరమణ జరిగితేనే తప్ప థాయిలాండ్ ప్రతినిధివర్గం బాంకాక్ నుండి జెనీవాకు బయలుదేరదట.

ఇంత మాత్రాన థాయిలాండ్ జెనీవా సమావేశములో పాల్గొడానికి యిష్టపడడం లేదనుకోరాదని థాయి విదేశాంగ ప్రతినిధి ఒకరన్నారు. ఆస్ట్రేలియా, న్యూజీలాండు, ఇండోనీషియా, మలయా, ఫిలిప్పీన్లను కూడా జెనీవా సమావేశానికి ఆహ్వానించాలని థాయిలాండు ప్రతినిధి వర్గము సమావేశములో సూచించగలదట. మరో ప్రశ్నకాయన సమాధానమిస్తూ పాకిస్థాన్ ఆగ్నేయాసియా దేశం కాదు కాబట్టి యీ జాబితాలో చేర్పబడలేదన్నాడు.

సౌవన్నఫౌమా ప్రతినిధి ఆశాభావం

జెనీవా సమావేశం లావోస్ సమస్యను పరిష్కరించగలదన్న ఆశాభావాన్ని నేడు మాజీ లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫౌమా ప్రత్యేక ప్రతినిధి క్విన్‌పింథోల్సేనా నేడు జెనీవాలో వ్యక్తపరిచాడు.

నేడాతడు ఉత్తర వీట్నాం విదేశాంగ మంత్రితో 45 నిమిషాలు సమావేశము జరిపాడు. కొన్ని ఏర్పాట్లు ఇంకా పూర్తికానందున రేపయినా సమావేశము ప్రారంభము అవుతుందని తాననుకోనని సౌవన్నఫౌమా ప్రతినిధి అన్నాడు. అంతకన్న ఆతడు ఏమీ వివరించలేదు.

పశ్చిమ బెంగాల్ సచివాలయంలో రవీంద్ర చిత్రపటావిష్కరణ

అధికార స్థాయిలో జరుగుతున్న ఉత్సవాలు పూర్తి

కలకత్తా, మే 12

పశ్చిమ బెంగాల్ సచివాలయ భవనాల మొదటి అంతస్తులో రవీంద్రనాథటాగూర్ జీవచ్ఛవమాణచిత్రపటం నేడు ఆవిష్కరించబడింది ఈ చిత్రపటానికి ఎదురుగా మునుపే ఏర్పాటైఉన్న మహాత్ముని చిత్రపటం ఉంది.

ఈ రెండు చిత్రపటాలూ ప్రభుత్వ సిబ్బందికి తమదైనందిన ధర్మాల్లో కార్యతత్పరతనూ కర్తవ్యనిష్ఠనూ గుర్తుకు తేగలవని ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ అన్నారు.

చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఆహార మంత్రి శ్రీ పి. సి. సేన్ ఉభయుల ఆదర్శాలనూ జీర్ణించుకున్నట్లయితే కష్టించి పనిచేయడానికి భయపడరని పేర్కొన్నారు.

ఈనాటి కార్యక్రమముతో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము జరుపుతున్న రవీంద్ర ఉత్సవాలు ముగిశాయి.

రవీంద్రుని అధ్యయన ఆవశ్యకత

దేశభాషల అభివృద్ధికి, సాంస్కృతిక సంప్రదాయ పరిరక్షణకు డా॥ గోపాలరెడ్డి సూచన

హైదరాబాద్, మే 12

భారతీయభాషల అభివృద్ధికి, సుసంపన్నమైన భారతీయ సాంస్కృతిక సంప్రదాయ పరిరక్షణకుగాను రవీంద్రనాథ టాగూర్ జీవితాన్ని, గ్రంథాలను అధ్యయనంచేయడం ఎంతైనా తోడ్పడుతుందని నేడు రవీంద్ర జయంత్యుత్సవాల సందర్భంగా ఏర్పాటైన కవి సమ్మేళనానికి అధ్యక్షతవహిస్తూ కేంద్రమంత్రి డా॥ బి. గోపాల రెడ్డి అన్నారు.

"రవీంద్ర భారతి" థియేటర్‌లో నేడు కవి సమ్మేళనం నిర్వహించబడింది.

స్వాతంత్ర్యోద్యమానికిరవీంద్రుడు లభింపజేసిన స్ఫూర్తిని పోత్సాహాన్ని పేర్కొని డా॥ గోపాలరెడ్డి రవీంద్రునికి జోహార్లర్పించారు.

నేటి కార్యక్రమములో రవీంద్ర సంగీతం వినిపింపబడింది. రవీంద్రుడు వ్రాసిన బసంత్ నాటకం ప్రదర్శించబడింది.

సంస్కృతం, తెలుగు, హిందీ,ఉర్దూ భాషల్లోని కవులు రవీంద్రుని స్తుతిస్తూ కావ్యగానం చేశారు. కవి సమ్మేళనములో పాల్గొన్న స్థానిక కవులు వీరు: నాయని సుబ్బారావు, విశ్వనాథసత్యనారాయణ, వంశీధరవిద్యాలంకార్. కమల్ ప్రసాద్ కమల్, పాహిద్ సిద్దిఖ, రాయప్రోలు సుబ్బారావు, అబ్బూరి రామకృష్ణరావు, దాశరథి, బోయి భీమన్న, నారాయణరెడ్డి మున్నగు వారు.

రాష్ట్రారోగ్యమంత్రి శ్రీ పి.వి.జి రాజుప్రధానాతిథిగావ్యవహరించారు.

సాంద్రతర వ్యవసాయ పథకం విస్తరణ

న్యూఢిల్లీ, మే 12

భారత ప్రభుత్వం సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్ని (పాకేజ్ ప్రోగ్రాం) అన్ని రాష్ట్రాలకు విస్తరింపజేయడానికి నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఇదివరలో ఈ కార్యక్రమం 7 రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైంది. దీనికి ఫోర్డు ధార్మిక సంస్థ సహకారం అభించింది.

ఈ కార్యక్రమం ఇప్పుడు ఈ క్రింది రాష్ట్రాలకు కూడా విస్తరింపజేయబడుతుంది:—మైసూరు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాలు, ఒరిస్సా, అస్సాం, జమ్ము కాశ్మీరులోని 4 జిల్లాలలో 4 ప్లాకులను ఇందు నిమిత్తం ఎంచుకుంటారని తెలుస్తున్నది.

ఈ విస్తృత కార్యక్రమాన్ని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే కలిసి అమలు జరుపుతాయి.

సాలాజార్ నియంతృత్వ అంతిమ ఘడియలు

అంగోలా విప్లవంవల్ల యావత్తు పోర్చుగల్‌లోనూ దుర్భర పరిస్థితులు

బొంబాయి, మే 12

అంగోలాలో విప్లవ పరిస్థితి కారణంగా గత నాలుగేండ్లుగా సైనికశాఖలోనికి తీసుకోబడిన యువ గోవన్ సైనికులు అంగోలాకు పంపి అక్కడి విప్లవకారులపై వారిని ప్రయోగిస్తారేమో అన్న సందేహం వెల్లడింపబడుతున్నది.

సాలాజార్ ప్రభుత్వం పోర్చుగల్‌లోని రిజర్వుదళాలన్నింటినీ సిద్ధము కావలసిందని ప్రకటించిందనీ వారిని అంగోలా పంపడానికి నిశ్చయించిందనీ లిస్బన్ నుండి గోవాకుచేరుతున్న వార్తలవలన యీ సందేహం కలుగుతున్నది.

గోవాలో కూడా సైనికరిక్రూట్‌మెంటు అధికమైందట. ప్రజల్ని సైన్యములో చేర్చడానికి అన్నివిధాల ఆశలూ చూపుతున్నారట. సైనిక స్థాయికి సరిపడని అంగవార్ధ్యం ఉన్నవారిని కూడా సైన్యంలోకి తీసుకోడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారని తెలుస్తున్నది.

ప్రస్తుతము అంగోలాను పూర్తిగా సైనిక పరిపాలన క్రింద ఉంచడానికే సాలాజార్ ప్రభుత్వం భావిస్తున్నట్లు అనుకుంటున్నారు. ఇప్పటికే అంగోలాలో 7 వేల మంది పోర్చుగీసు సైనికులున్నారు. రిజర్వుదళాల్ని కూడా పంపి అక్కడి సైనిక బలాల్ని 25 వేలకు పెంచాలని పోర్చుగల్ తలపెడుతున్నదట.

అంగోలాకు పంపబడే వారెవ్వరూ తిరిగి బ్రతికివచ్చి బట్టకట్టబోరని అక్కడ నిజంగా సేవచేయడానికి కాకుండా సాలాజార్ వక్రతత్వాన్ని సంతృప్తి పరచడానికే పోవాల్సి రాగలదని అందరూ భయపడుతున్నారు. అంగోలా విప్లవాన్ని అణచాలి లేదా తామైనా నశించాలన్న తత్వంలో సాలాజార్ ఉన్నందున పోర్చుగల్ సైనిక వ్యయం ఇనుమిక్కిలి అయిపోయి కొత్తపన్నులు విధించడము ద్రవ్యోల్బణస్థితి ఏర్పడడం జరుగుతున్నట్లు లిస్బన్ నుండి వార్తలు పొక్కుతున్నాయి ఈ ఆర్థిక దుస్థితి వల్ల పోర్చుగల్ లోనే విప్లవం రావచ్చునను కుంటున్నారు.

పోర్చుగల్ లో నవంబరులో ఎన్నికలు జరుగనున్నాయి. జూన్, జులైలలో ప్రచారం ప్రారంభమౌతుంది. ఎన్నికల ప్రచారం మీద యిప్పటి ఆర్థిక దుస్థితి ప్రభావం ఎంతైనా ఉండగలదని పరిశీలకులు భావిస్తున్నారు. సాలాజార్ నియంతృత్వానికి ఇవి అంతిమ ఘడియలని ప్రజలు బాహాటంగానే విమర్శించుకుంటున్నారట.

అల్జీరియా, కాంగో రక్తపాతాల్ని మించి అంగోలా రక్తపాతం అధికమైందని పరిశీలకులు భావిస్తున్నారు. పోర్చుగల్ ప్రభుత్వానికి వివేకోదయమైనా కావాలి, లేదా ఐక్యరాజ్యసమితి తగుచర్యలైనా గైకొనాలి; లేకుంటే అంగోలా పూర్తిగా సర్వనాశనమవుతుందనే భావం ప్రజలు తున్నది.

సాలీడు తెలివి తేటలు

జర్మనీ శాస్త్రజ్ఞుడు కనుగొన్న విశేషాలు

మాస్కో నగరం, నవంబరు 19

సాలీడును గురించి పెక్కు మంది కనుగొన్న మాట్లాడతారు. అది అసహ్యంగా పుట్టు కలి, వట్టిమెడ్డు అని వర్ణిస్తారు. కాను కాళ్ళపిడక వస్తూ, కరకరకాలుగా [illegible] సాలీడును గురించి ఎన్నిఅన్నా, అది వట్టి మెడ్డు అనడానికి వీలుపడదు. అది కాలా తెలివి తేటలు కలదని డాక్టరు జాన్సెల్ అనే జర్మనీ శాస్త్రజ్ఞుడు కొన సాగించిన పెక్కు పరిశోధనల వల్ల తెలియవచ్చింది.

ఎడ్లాంతెన్ ప్రాంతానికి అయిన యీ శాస్త్రజ్ఞుని పరిశోధనలవల్ల సాలీడులు తమ పిల్లలను పెంచడములో ఎంతో శ్రద్ధ చూపుతాయని మాత్రమే కాక, పిల్లలకు తల్లికి మధ్య ఒక రకమయిన భాషకూడ కలదని తెలియ వచ్చింది. దీనిని "సాలీడుభాష" అని అనవచ్చు. ఇది పిల్లల పెంపకానికి సరిగా వస్తుంది. రాలా జంతువులు, పురుగులు తమ పిల్లలను తామే తినివేస్తాయి. కాని సాలీడు మాత్రం అలా చేయదు. పురుగుల చరిత్రలో సాలీడు ప్రత్యేకతఇది. ఇది కట్టిన గూడులో క్రిమి కీటకాలు ఏవి చిక్కుకున్నా, అవి సాలీడుకు ఆహారం అవుతాయి సాలీడు పిల్లలు మాత్రం ఈగూడులో స్వేచ్ఛగాతిరుగుతాయి. ఈగ కాని ఏదయినా పురుగు కానిగూడులో చిక్కుకున్న వెంటనే, ఆహారం చిక్కిందనే సూచన తల్లి నుంచి పిల్లలకు వెడుతుంది. ఏదయినా ప్రమాదం రానున్నదనే అనుమానం కలగగానే, కన్నాలలో దూరి దాగుకొనమనే హెచ్చరిక పిల్లలకు చేస్తుంది.

తాను కట్టిన గూడులో సంధ చించే సంచలనాన్ని బట్టి, పిల్లల విషయంలో తమి అరిగేది తల్లి సాలీడు తెలుసుకుంటుంది. గూడు కదలికలో నేడాలు సాలీడు భాషకు ప్రాణప్రదికి. గూడును తేలికగా కదలించడం ద్వారా పిల్లలను ఆహారానికి రమ్మని తల్లి పిలుస్తుంది. ప్రమాదాన్ని సూచించడానికి గూడును వేగంగాను, త్వరితంగాను కదలిస్తుంది. సాలీడులో కంటి చూపు అనేది బాగా అభివృద్ధి కాలేదు. అందువల్ల గూడు కదలికలితినిబట్టి తల్లి తన పిల్లలస్థితిని గమనిస్తుంది. గుర్తిస్తుంది. పిల్ల సాలీడు యెప్పుడయినా చిత్తం వచ్చినట్టు తిరిగి గూడును అతిగా కదిలిస్తే, ఇలాచేస్తున్నది యెవ్వరా అని తెలుసుకొనడానికి వెంటనే తల్లి అక్కడకు వస్తుంది. పిల్ల సాలీడు తగిన "సిగ్నల్" ఇచ్చి, తాను ఆ పనిచేసినట్టు తల్లిని తృప్తిపరచ వలసి ఉంటుంది. జంతుశాస్త్రజ్ఞుల పరిశీలనలను బట్టి సాలీడు పిల్లలలో విభిన్నమైన లక్షణాలు వున్నట్టు తెలియ వచ్చింది. వీనిలోను పొగరు లోతువి, అల్లరివి వున్నాయి. సాలీడుల తెలివి తేటలు పిల్లల పెంపకంలోనే కాదు. మరొక రకంగా కూడా తెలియ వచ్చింది. మరొకసాలీడు గూటిలో ప్రవేశించినప్పుడు దీనిప్రవర్తనను బట్టి యిది స్పష్టమవుతున్నది. గూడులో చిక్కుకున్న మరొకసాలీడు,సరిగా ప్రవర్తిస్తే ఆ గూడు కట్టిన సాలీడుకు అది ఆహారం కాదు. అతిథిగా ఆహ్వానము పొందుతుంది. లేకపోతేనుకుండా, ప్రతిఘటన లేకుండా గూడునుంచి బయటపడి వెళ్ళిపోతుంది. ఆ విధంగా సాలీడులు సోదర జీవులను రక్షించుకుంటాయి. (యు. పి. ఎస్.)

నెర్వొటాల్

నరముల బలహీనతకునూ, రక్తపోటుకున్నూ రామబాణము అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔన్సుల సీసా రు. 5-75

పోస్టేజి రు. 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత మైనమీ కెట్టికారణము వల్ల మైన స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GO T RECD) వారిని సంప్రదించి క్రొత్త యవ్వనము, పుష్టిని పొందగలరు. [illegible] అవసరము లేదు. కొద్దిరోజులలో పూర్తి విజయము ప్రమాదములేక గుణపరిచినట్టవుతుంది. చికిత్స విషయములు గమ్యస్థానముగా నుంచబడును. షరా! ఆదివారము నాడు కూడా పనిచేయబడి నందున.

సంప్రదించు వేళలు: ఉదయం 6 గం॥ 9 నుండి సాయం త్రము 9 వరకు.

మేసర్స్ కులీప్ మెడికల్ హోమ్

(1947 స్థాపనము)

[illegible] రోడ్, సికింద్రాబాద్ రోడ్, హైదరాబాద్-(ఆం. ప్ర.)

కోళ్ళఫారాలు [illegible] మార్కెటింగ్ [illegible] నవిత శా 10-9 నుండి పూర్తి వరకు 2-59 మి: 4-30 వరకు (శాలివాహన శకము 20-8-1885) 20-11-1963 బుధవారము

"కోరికయు నొల్లమియు, కేరూపవన ఘనములకు నెగ్గు [illegible] వెఱగుంజేరక యకామవృత్తిఁద, [illegible] రతి నున్నతఁడు బ్రహ్మముం బ్రకాశించున్".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 నవంబరు 1963

బుధవారము

కలెక్టర్ల సమావేశము

—(o)—

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరములో మొన్న కలెక్టర్ల సమావేశము జరిగినది. ఈ సమావేశానికి రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించగా గవర్నర్ శ్రీ నగేశ్ గారు సమావేశమును ప్రారంభించినారు. ఈ సందర్భమున ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు రాష్ట్ర సమస్యలను వివరించుచు చాల మంచి ప్రసంగము గావించినారు. రాష్ట్ర సమస్యలలో ప్రశ్నల బకాయి వసూలు. చిన్ననీటి వనరులు, పంచాయతీల కార్యక్రమాల సమన్వయము, శాంతి భద్రతలు ముఖ్యమైనచర్చనీయాంశములు. రాష్ట్ర కలెక్టర్ల సమావేశములో యీ అంశాలను గూర్చి సముచితమైన నిర్ణయాలు జరిగి వానిని అమలుచేయుటకు కావలసిన యేర్పాటులు జరుగగలవని ఆశించుచున్నాము.

రాష్ట్ర పరిపాలనలో అడ్మినిస్ట్రేటివ్ అధికారుల పాత్ర మిక్కిలి ముఖ్యమైనది. ఈ పాత్రను సక్రమముగా నిర్వహించినపుడే పరిపాలన సమర్థవంతముగా కొనసాగగలదు. మనది ప్రజాస్వామిక రాజ్యాంగ వ్యవస్థ; ప్రణాళికాబద్ధమైనఆర్థిక, సామాజిక వ్యవస్థ; మన లక్ష్యము సామ్యవాద సరళి సమాజ స్థాపన. ఇటువంటి వ్యవస్థలో అడ్మినిస్ట్రేటివ్ అధికారులు గురుతరమైన బాధ్యతలను నిర్వహించవలసి యుండునని గవర్నర్ శ్రీ నగేశ్ గారు ఉద్ఘాటించి కలెక్టర్ల కర్తవ్యమును నిర్దేశించినారు. ఈ కర్తవ్య నిర్వహణలో సానుభూతితో, సమస్యలను అవగాహన కావించుకొనవలసిన దృక్పథముతో అధికారులు వ్యవహరించవలెనని గవర్నర్ శ్రీ నగేశ్ గారు ఉద్బోధించినారు. రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు పరిపాలనకు సంబంధించిన దైనందిన సమస్యలను ప్రస్తావించినారు; యీ ప్రస్తావన మిక్కిలి సమర్థమైనది. సమంజసమైనది. అధికారుల నిర్వహణను అదనపు పన్నులు, బకాయల వసూలు, స్వయంసాధికార భూములపై పన్నులు, వరద ప్రాంతాల బాధితులకు సహాయ కార్యక్రమాలు మొదలైన వానిని గూర్చి ప్రస్తావించి యిటీవల పెరిగిన కర్తవ్య బాధ్యతలను వివరించి పరిపాలనలో పొదుపరితనమును అమలు చేసి [illegible] నివారించవలసి నదని శ్రీ రామచంద్రారెడ్డిగారు ఉద్ఘాటించినారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ప్రసంగము సర్వవిధాల విశిష్టముగా నున్నది. వాస్తవిక దృక్పథము, సునిశితమైన ప్రపంచ జ్ఞానము కలిగిన రాజకీయవేత్త, కార్యశూరుడు, వ్యవహార దక్షుడు శ్రీ సంజీవరెడ్డి. కాఫీ సమయే వారి ఉపన్యాసములో యీ అంశాలు సర్వత్రా కనుపించుచుండును. శ్రీ సంజీవరెడ్డిగారు తమ ప్రసంగములో పరిపాలనలోని అవినీతిని నిర్మూలించవలసిన అవసరాన్ని ఉద్ఘాటించి యిందుకొరకు తగు చర్యలను తీసుకొనవలసినదని కలెక్టర్లను ఆదేశించినారు. ఇది సకాలములో చేయబడిన సరియైన ఆదేశము. ధరల పెరుగుదల సమస్యను గూర్చి ప్రస్తావించి ముఖ్యమంత్రిగారు యీ విషయమై కావలసిన యేర్పాటులను చేయవలెనని కలెక్టర్లను కోరినారు. పత్రికలలో చెలరేగు విమర్శలను గురించి ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలు గమనించదగినవిగానున్నవి. ప్రతిపక్ష సభ్యుల విమర్శలను తాటికాయలంత అక్షరాలతోవేసి, దానికి ప్రభుత్వము యిచ్చిన సమాధానాలకు తగు ప్రాధాన్యతనీయని పత్రికల నిదర్శనాలు మనకు కనుపించుచున్నవి. తమ యిష్టాలను, తమ ప్రయోజనాలను మాత్రమే దృష్టిలోనుంచుకొని వార్తలను, వ్యాఖ్యానాలను ప్రచురించు నిదర్శనాలు యీ మధ్య చాల కనుపించుచున్నవి. తమ యిష్టాలకు, ప్రయోజనాలకు వ్యతిరేకమైన వార్తలను, అభిప్రాయాలను బుట్టదాఖలు చేయు మనస్తత్వము గోచరించుచున్నది. ఈ ధోరణి పత్రికల పవిత్ర కర్తవ్యమునకు అనుగుణమైనది కాదు. కొందరు వ్యక్తుల గుత్తాధికారములోనున్న గొలుసు పత్రికల వైఖరులు దేశీయులందరికి తెలిసియే యున్నది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఉద్ఘాటించినట్లుగా ప్రజల సమస్యలను, ప్రయోజనాలనుగాక కొందరు వ్యక్తుల ప్రయోజనాలను బలపరచు వార్తలకు, వ్యాఖ్యలకు యెటువంటి విలువనీయవలెనో అందరికి తెలిసియే యున్నది. ఆర్థికముగా యిటువంటి పత్రికలను బలపరచువారు యెవరో, యీ పత్రికల వెనుక నున్న శక్తులు యెట్టివో యిందులో యెవరు, యెందుకు వ్రాయుచున్నారో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ప్రజలకు బాగుగా తెలిసియున్నది. ఈ వైఖరులు, యీ ధోరణులు దేశానికిగాని, జాతికిగాని ప్రయోజనకరమైనవి గావు.

హత్యానేరానికి ఇద్దరికి 7 ఏండ్ల కఠినశిక్ష

హైదరాబాద్, నవంబరు 19

సెషన్ అడిషనల్ సెషన్స్ జడ్జి బి. రామీలాల్ కిషన్, అహ్మద్ జాని సురియు చాంద్ అను వారలకు ఏడు సంవత్సరాల కఠిన కారాగారవాస శిక్షను విధించారు. వీరిద్దరు [illegible] వానికి హత్యచేసినట్లుగా నేరం ఋజువైనది. ఈ కేసులోని మరో నిందితుడు [illegible] విడుదల చేయబడినారు.

[illegible] వారిని అరెస్టు చేసి [illegible] తమ మోటారు బస్ పరిధిలో రాణిగంజ్ [illegible] అహ్మద్ జాని, [illegible] అనే వారికి [illegible] అప్పటికి వచ్చి [illegible] మాట్లాడుతూ అహ్మద్ జాని [illegible] వివాదపడినారు. అహ్మద్ జాని తన [illegible] లాగా [illegible] గూడా బయటికి తీసినారు. [illegible] తీసి [illegible] అతనితో [illegible] వరకు [illegible] అర్థరాత్రి పరిశోధించారు.

[illegible] వారిని [illegible] నేరస్థులు [illegible] తరలించి [illegible] నేరము [illegible] నిర్ధారించినారు. [illegible] ఏడు సంవత్సరాల కఠిన కారాగారవాస శిక్షను విధించారు. వీరిద్దరు [illegible] వానికి హత్యచేసినట్లుగా నేరం ఋజువైనది. ఈ కేసులోని మరో నిందితుడు [illegible] విడుదల చేయబడినారు.

[illegible] వారిని అరెస్టు చేసి [illegible] తమ మోటారు బస్ పరిధిలో రాణిగంజ్ [illegible] అహ్మద్ జాని, [illegible] అనే వారికి [illegible] అప్పటికి వచ్చి [illegible] మాట్లాడుతూ అహ్మద్ జాని [illegible] వివాదపడినారు. అహ్మద్ జాని తన [illegible] లాగా [illegible] గూడా బయటికి తీసినారు. [illegible] తీసి [illegible] అతనితో [illegible] వరకు [illegible] అర్థరాత్రి పరిశోధించారు.

[illegible] వారిని [illegible] నేరస్థులు [illegible] తరలించి [illegible] నేరము [illegible] నిర్ధారించినారు. [illegible] ఏడు సంవత్సరాల కఠిన కారాగారవాస శిక్షను విధించారు.

అనుమతి లేకుండా పాక్ విమానయానం

భారత భూభాగం మీదుగా జరిగిన వాయుపరిధి అతిక్రమణ కాగలదు

న్యూఢిల్లీ, నవం 19

వైమానిక ఒప్పందం ప్రకారం ఇండియా అనుమతి పొందకుండానే భారత భూభాగము మీదుగా పాకిస్తాన్ విమానయానం చేస్తే అది "మన (భారత) గగన పరిధిని అతిక్రమించినట్లుగా" పరిగణించబడుతుందని పౌర విమానయాన డిప్యూటీ మంత్రి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్ నేడు లోకసభలో వెల్లడించారు.

పాకిస్తాన్-చైనా మధ్య జరిగిన వైమానిక ఒప్పందం ప్రకారం భారత భూభాగం మీదుగా పాకిస్తానీ విమానం వెళ్తే అది భారత గగన పరధి అతిక్రమణగా వ్యాఖ్యానించడానికి ప్రభుత్వము సిద్ధంగా ఉందా అని శ్రీ హేమ్ బారువా ప్రశ్నించగా మొహిద్దీన్ పై ప్రకటన చేశారు.

డాకా-కాటిన్ ద్వారా విమానయాన జరపడానికి పాకిస్తాన్ విమానం ఏరూటు మీదుగా వెళ్ళే విషయమై పార్లమెంట్సానికి ఎట్టి సమాచారం అందలేదని డిప్యూటీ మంత్రి శ్రీ బారువారు చెప్పారు.

తన భూభాగం మీదుగా విమానాలు వెళ్ళడానికి ఇండియా అనుమతి ఇవ్వనప్పటికీ, చైనాతో తాను (పాక్) చేసుకున్న ఒప్పందం ప్రకారము తన ప్రభుత్వం విమాన సర్వీసులు పాల్గొనిస్తుందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి చేసిన ప్రకటన ప్రభుత్వానికి తెలుసనీ ఆయన అన్నారు.

భద్రతాకారణాల దృష్ట్యా కొన్ని ప్రాంతాల మీదుగా విమానయానం చేయడం నిషేధించబడినదనీ, రక్షణ మంత్రి అనుమతి లేకుండా అట్టి ప్రాంతాల మీదుగా ఏ విమానం వెళ్ళజాలదనీ, ఈ ఆంక్ష ప్రతి విమానానికి వర్తిస్తుందని శ్రీ మొహిద్దీన్ తెల్పారు.

భారత భూభాగం మీదుగా పాకిస్తాన్‌కు తన విమానం వెళ్ళడానికి అనుమతి కోరుతూ చైనా నుండి ఎట్టి విజ్ఞప్తి అందలేదని ఆయన శ్రీమతి రేణు చక్రవర్తికి చెప్పారు.

కైరాన్‌పై ఆరోపణల విచారణ

దాస్ కమిషన్ తన ఇష్టమైన రీతిగా జరుప వచ్చని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, నవం 19

పంజాబ్ ముఖ్యమంత్రిపై చేయబడిన ఆరోపణల దాస్ కమిషన్ బహిరంగంగా కాని లేక రహస్యంగా కాని లేక కొంతభాగం బహిరంగంగా కాని విచారింపవచ్చునని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో తెలిపారు.

తాము రాష్ట్రపతికి చేసిన సిఫారసులో ఈ విచారణను రహస్యంగా కానిలేక ఇతర విధంగా కాని జరిపించవచ్చని తెలిపినటుల ప్రధాని వివరించారు.

ప్రతి పక్ష సభ్యులు కైరాన్ వ్యవహారంలో ప్రధాని ప్రవర్తననువిమర్శించారు, కైరాన్ ప్రవర్తనను గూర్చి ప్రధాని సర్టిఫికెట్లు ఇవ్వడం బాగులేదన్నారు.

మాజీ బస్తర్ పరిపాలకుని అరెస్టు

భోపాల్, నవం 19

పదవినుండి తొలగింపబడిన మధ్యప్రదేశ్‌లోని బస్తర్ పరిపాలకుడు ప్రవీణచంద్ర భంజ్‌దేవ్ నేటి ఉదయము ఐ.పి.సి. 30 సెక్షన్ క్రింద అరెస్టుచేయబడినారని అధికారికంగా వర్తమానమందినది.

ఒక రిక్షా లాగువాని చేయని భంజ్‌దేవ్ కత్తితో నరికి వేశాడని అందువల్ల రిక్షావాలా మోతీలాల్ పోలీసులకు కంప్లెయింట్ చేయగా జగదల్‌పూర్‌లో ఈ అరెస్టు జరిగిందని తెలుపబడినది.

జర్మనీ నౌకాబలం

బాన్, నవం 19

1963 ఆగస్టు 31 నాటికి జర్మనీకి 3913 వాణిజ్య నౌకలు వున్నాయి. వాని వాహకశక్తి 554లక్షలటన్నులు. వీనిలో సరుకుల నౌకలు 2421. ట్యాంకర్లు 98. ప్రయాణికుల నౌకలు 159 లోను నాలుగు విదేశ సముద్రయానాలకు కూడా వినియోగించదగ్గవి. సరుకులను, ప్రయాణికులను మోసేవి 13 వున్నాయి. సముద్రంలో నడిచు పట్టణానికి వినియోగించే నౌకలు, వీనివాహకశక్తి 57,989 టన్నులు. సముద్రయాన దేశాలలో [illegible] వ్యాపారం [illegible] తున్నది.

(యు.పి.ఎస్)

రక్తంలో కాల్షియం ప్రాధాన్యం

ఆహారం ద్వారా నష్టపోయే మూలకాల పరిశోధన

హాంబర్గ్, నవం 19

విటమిన్లు ద్వారా నయంకాని జబ్బులేవీ లేవు. ఆరోగ్యంగా జీవించడానికిగాను, విటమిన్లు పుష్కలముగా లభ్యపడే పప్పులు, పెసలు, రొట్టె, దుంపలు, గుడ్లు, నేపమాంసం రక్త రసాలు నిత్యం సేవిస్తాము. రకరకాల రంగులలో వుండే విటమిన్లు పళ్ళలు అనేకం నిత్యం వాడుతూ వుంటాము. కాని బలవర్ధకమైన మరొక ఆహారాన్ని విస్మరిస్తున్నారు. దాని పేరు కాల్షియము (సున్నం) ఈ విషయాన్ని పశ్చిమజర్మనీ ఆహార పరిశోధకులు ఈ మధ్యను బయటపెట్టారు.

కాల్షియం శరీర పోషణకు ప్రధానావసరం. మామూలుగా రోజుకు 15 గ్రెయినుల కొవ్వున కావాలి. పిల్లలకు వృద్ధులకు ఇంకా ఎక్కువ కావాలి పెరిగే పిల్లలకు దీని అవసరం హెచ్చు. మామూలుగా అవసరమైనదికాక, అదనముగా పాలుకు 750 గ్రెయినులు కావాలి. జీర్ణశక్తులు తగ్గుతవి కనుక వృద్ధులకు కూడా హెచ్చుగా అవసరం తగినంతగా తీసుకొనవప్పుడు ఎముకల కణాలు బలహీనమవుతాయి. గర్భిణీ స్త్రీలు, బాలింతలు కూడా తగినంత అధికంగా కాల్షియం తీసుకొనడము అవసరం ప్రతిరోజు 800 గ్రెయినుల కాల్షియం తో పుడుతుంది. తల్లిలో కాల్షియం కొరత వున్నా. బిడ్డ పొందే దానికి లోపం వుండదు. ప్రకృతి సిద్ధంగా, తల్లిలో లభ్యంకాగల దానివంతను బిడ్డ పొందుతుంది. తల్లికి దంతబలహీనత, దంత, ఊడతవస్తుంది. వాపలు సక్రమంగా ఎదగాలంటే రోజుకు 150 గ్రెయినుల కాల్షియం అవసరం.

కాల్షియం సప్లయి కోసమని అతి హెచ్చుగా లభ్యమయ్యే ఆహార పదార్థాలను రోజూ అతిగా తిని లాభం లేదు. కాల్షియం శరీరంలో ప్రవేశించి ఉపయోగానికి వచ్చే మూడు కొన్ని రకాల పరిణామాలు జరుగవలసివుండడమే దీనికి కారణము. ఆహార పదార్థాలలో ఇతరంగావుండే దాన్యపకాలు కొన్ని కాల్షియం వారింపునకు ఉపయోగపడగలవు. అట్టి పదగలవు వారింపునకు వినియోగపడగల వానిలో పాలు అన్న ప్రధానమైనవి, కాల్షియమును హెచ్చుగా వాడడంలో పెట్టి ఆహార పదార్థాలలో ఇవి అగ్రగాములు. వీనిలో శరీరానికి అవసరమైన మాంస కృత్తులు, కొవ్వు పదార్థాలు, రకరకాల విటమిన్లు కూడా పుష్కలముగా వున్నాయి. అందువల్ల నే ఈ రెండూ ప్రధానమైనపోషక పదార్థాలని పరిసిద్ధి చెందాయి.

(యు.పి.ఎస్.)

బగ్దాద్ వీధుల్లో సంఘర్షణ వార ఖండన

బగ్దాద్, నవం 19

బగ్దాదు వీధుల్లో సంఘర్షణ జరుగుతున్నట్లు విదేశ పత్రికల్లో వెల్వడిన వార్తలను బగ్దాద్ రేడియో నేడొక ప్రకటనలో ఖండించినది. "ఇరాకులోని అన్ని ప్రాంతాల్లో- ముఖ్యముగా బగ్దాద్‌లో పరిస్థితి ప్రశాంతముగా ఉంది." అని పేర్కొనబడింది.

క్రుశ్చేవ్‌పై చైనా సైద్ధాంతిక దాడి

సైనిక సిద్ధాంతాల్ని అవలంబిస్తున్నట్టు ఆరోపణ

పెకింగ్, నవం 19

క్రుశ్చేవ్ మార్క్సిజమ్-లెనినిజానికి పూర్తిగా విరుద్ధంగా సైనికసిద్ధాంతాలను అవలంబిస్తున్నట్టు ఆరోపిస్తూ చైనా తిరిగి తన సైద్ధాంతిక దాడి జరిపినట్లు నవచైనా వార్తా సంస్థ పేర్కొన్నది.

చైనా-రష్యా సైద్ధాంతిక వివాదంపై "పీపుల్స్ డెయిలీ" సంపాదకులు తయారు చేసిన ఐదవ వ్యాసం నేడు ప్రచురితం కానున్నది. అణుయుద్ధ కాలములో అమెరికా సామ్రాజ్యవాదులే శత్రువులని సైనిక తన్త్రం కలవారికి పాల్పడుతూ, క్రుశ్చేవ్ దైవ్యులు చదువుతున్నప్పటికీ, అమెరికా సామ్రాజ్యవాదులు అశమైన దేవతగానూ [illegible] వ్యాసం [illegible] తున్నది.

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణిని ఇండియా పాటిస్తుంది

న్యూఢిల్లీ, నవం 19

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణిని కాశ్మీర ప్రభుత్వం పాటిస్తుందని దీనిని ఎవరూ ఉల్లంఘించడాన్ని అనుమతించదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయములో తెలిపారు.

ఇటీవల కాశ్మీరు యుద్ధవిరమణ రేఖవద్ద జరుగుతున్న సంఘటనలపట్ల రాజ్యసభ సభ్యులు ఆందోళనను వెల్లడించారు. కాశ్మీరు యుద్ధవిరమణ శ్రేణిని పాకిస్తాన్ తరచుగా ఉల్లంఘిస్తూ పాకిస్తానీయులు పదే పదే చేస్తున్న ప్రకటనల ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

కాశ్మీర్ గ్రామంలోకి పాకిస్తానీయులు చొచ్చుకొని రావడంపై సమితి పరిశీలకుల నివేదిక తమకు ఇంకా అందలేదన్నారు ప్రధాని నెహ్రూ.

రష్యా-అమెరికా సాంస్కృతిక సంబంధాలు

ఒప్పందం కొనసాగింపు చర్చల తేదీ నిర్ణయం కాలేదు

వాషింగ్టన్, నవం 19

ఉభయ దేశాల సాంస్కృతిక సంబంధాల ఒప్పందం తిరిగి పునరుద్ధరించడానికి సోవియట్-అమెరికా దేశాల మధ్య చర్చలు ప్రారంభమయ్యే తేదీ విషయమై ఇంకా నిర్ణయం కాలేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెల్పారు

ప్రస్తుతపు ఒప్పందం ఈ సంవత్సరాంతానికి సమాప్తమవుతుంది.

ఈచర్చలు మాస్కోలోఈవారంలో జరగాలని తొలుత నిర్ణయించబడినది. గూఢచారి చర్యలు జరుపుతున్నాడన్న ఆరోపణలపై యేల్ విశ్వవిద్యాలయ ప్రొఫెసరు జాన్హార్వర్డ్ రష్యాలో అరెస్టు చేయడంవల్ల ప్రెసిడెంట్ కెన్నెడీ ఈచర్చలు వాయిదా వేశారు. ఈ ప్రొఫెసరు శుక్రవారంనాడు విడుదల చేయబడ్డాడు చర్చలు జరుగుతాయని విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటనవల్ల తెలుస్తున్నది.

నీలకంఠ కళా నికేతనంలో నెహ్రూ జయంతి

అలియాబాద్, నవం 19

జవహర్‌లాల్ నెహ్రూ 74వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 14వ తేదీన అలియాబాదులోని నీలకంఠ కళానికేతనంలో ప్రధాని జీవితం, ఆయనసేవానిరతిని గురించిచర్చా గోష్ఠిని వక్తృత్వపోటీల్లో వివిధవిద్యా సంస్థలకు చెందిన మొత్తం 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీకి సభకు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్స్ శ్రీ కె. లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. న్యాయ నిర్ణేతలుగా శ్రీ మోహన రావు, శ్రీ కె. లక్ష్మణరస్యయ్య వ్యవహరించారు. ఉన్నత పాఠశాలల నుండి కె. భిక్షపతి, పి. సంజీవరావు, బి. రాం చందర్రెడ్డి. మాధ్యమిక పాఠశాలల నుండి కె. సుకుమార్‌రెడ్డి, బి. సుదర్శన్‌రెడ్డి, బి. గౌతంబాబు. ప్రాథమిక పాఠశాలల నుండి వి. సూర్యప్రకాశ రావు, నవరత్నం, రమణ అనే విద్యార్థులు ప్రథమ,ద్వితీయ, తృతీయులుగా నిల్చారు.

గెలుపొందిన వారికి ప్రభుత్వసాంకేతిక కళాశాల లెక్చరరు శ్రీ మోహన రావు బహుమతులు ప్రదానం చేశారు. కుమారి లలిత, జి. ఈశ్వర్ నాయక్ ప్రత్యేక బహుమతులు ఇవ్వబడ్డాయి. శ్రీ టి. నరహరిరావు ప్రధాని జీవితాన్ని విపులముగా వివరించారు. కార్యదర్శి శ్రీ పి. పుల్లారెడ్డి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

కొండపాకలో బాలల దినోత్సవం

సిద్దిపేట, నవం 19

ప్రియ ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన సందర్భమున ఈ పాఠశాలలో అనేక కార్యక్రమములు అతిఉత్సాహముతో జరుపబడినవి. పిల్లలు పుస్తకాలతో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సంవత్సరము యాదగిరిగుట్ట పట్టణ పాఠశాల విద్యార్థులు కూడా ఈ ఉత్సవములో పాల్గొన్నారు. వారు ఆటలు పాటలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమములతో ఉత్సవము విజయవంతముగా ముగిసినది.

లేఖావళి

"ఆంధ్ర ప్రదేశ్"ను వారపత్రికగా మార్చాలి

ఆర్యా!

ఇటీవల న్యాయ, సమాచార శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిజామాబాదులో మాట్లాడుతూ త్వరలో "ఆంధ్ర ప్రదేశ్" మాస పత్రికను, వార పత్రికగానో లేదా పక్ష పత్రికగానో మార్చాలన్న ఉద్దేశ్యాన్ని అభివ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

ఇది యథార్థమైతే హర్షించదగినది. మాసపత్రికగా "ఆంధ్రప్రదేశ్" సాహితీ లోకానికి చేస్తున్న సేవ అపూర్వమనే చెప్పాలి. విమర్శనాత్మకమైన చక్కని సాహితీ వ్యాసాలు. కథలు, గేయ రాజాలు ఇత్యాదివి ప్రచురిత మౌతున్నవి. వివిధ కొంగొత్త శీర్షికలతో నవ నవోన్మేషంగా వెలువరింపజేస్తున్నందుకు సహృదయ వర్గాన్ని, ప్రభుత్వాన్ని ప్రశంసించాలి. కానీ ఈ పత్రికలో సాహితీపరమైనవ్యాసాలుఎక్కువగా ప్రచురితమౌతున్నందున, పరిమిత పాఠక లోకానికే విరోధాన్ని విజ్ఞానాన్ని అందజేస్తున్నది. మంత్రి శ్రీ నరసింహారావు దీనిని వార పత్రికగానో, పక్షపత్రికగానో మార్చనున్నట్లు తెలియజేయడంఅభినందనం కాదు దాన్ని కల్గించినది. సర్వతోముఖంగా పురోభివృద్ధి చెందుతున్న మన రాష్ట్రం గురించి ప్రజలు అవగాహన చేసుకోవడానికి ఒక వార పత్రిక ఉండడం అత్యవసరం.

రాష్ట్రాభ్యుదయానికి ప్రతికగా ఉండేటట్లు సమర్థవంతంగా ఒక వార పత్రికను సత్వరమే ప్రచురించి, రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛను ఈడేర్చడం సమాచారశాఖ ధర్మం.

అందువల్ల మాతో శ్రీ పి. వి. నరసింహారావు ఈవిషయమై సత్వర చర్య గయికొని త్వరలో ఆంధ్రప్రజానీకానికి ఒక చక్కని వారపత్రికను అందజేయగలరని ఆశిస్తున్నాము.

ఇట్లు,

బి. సుధాకర్,

యం. ఆంజనేయులు

హైదరాబాద్.

మధ్యప్రదేశ్‌కు రు. 5 కోట్ల గుజరాత్ ఋణము

బుగ్గి ఇరిగేషన్ ప్రాజెక్టుకై

అహ్మదాబాద్, నవం 19

రు. 50 కోట్ల వ్యయంతో కూడుకొన్న బుగ్గి ఇరిగేషన్ ప్రాజెక్టుకై మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి గుజరాత్ రు. 5 కోట్లఋణాన్ని ఇస్తుందని గుజరాత్ ముఖ్యమంత్రి బల్వంత్‌రాయ్ మెహతా తెలిపారు.

గుజరాత్ ఇస్తున్న ఈఅప్పును, బదవ ప్రణాళికాకాలం వరకు మధ్యప్రదేశ్ వడ్డీతో సహా తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

లైసెన్సులు లేని గ్రామాలలో అక్రమ సారాయి అమ్మకము

ప్రభుత్వ శాసనానికి విరుద్ధంగా తిరిగే ఉద్యోగుల ప్రవర్తన

భువనగిరి, నవంబరు 19

భువనగిరి తాలూకా గ్రామాలలో లైసెన్సు పొందనటువంటి సారాయి దుకాణములు సారాయి ముస్తాదరు 25-9-1963 తేదీనాడు సారాయి డిపోలో పాట పాటు చేయబడినది. అట్టి గ్రామాలు ఈక్రింద ఉదహరింపబడినవి.

గుండ్లపల్లి, భస్వాపురము, అన్నాపురము, అనంతారము, పగిడిపల్లి, అనాజిపురము, తుక్కాపురము, మూడుపల్లి, మూటకోమారు, [illegible]ల్లేరు, యాదగిరిగుట్ట, ఇట్టి గ్రామాలలో లైసెన్సు లేకుండా సారాయి దుకాణములు స్థాపించి అమ్మడము జరుగుచున్నది. శ్రీ యాదగిరి దేవస్థానము వద్ద మద్య నిషేధము అమలుపెట్టి దాదాపు అయిదు సంవత్సరములు కావస్తున్నది. కాని ఈ సంవత్సరము యాదగిరిగుట్ట వద్ద సారాయి దుకాణము ప్రభుత్వ అనుమతి లేకుండా ముస్తాదను పెట్టుబాటు చేసి దుకాణము నడిపించుచున్నాడు. అక్కడ పోలీసు అమలు పరచుటకు ఆప్కారీ సిబ్బంది ఇద్దరు జవానులు ఉండి ఉన్నప్పటికిని దుకాణము నడపడము చాల శోచనీయము. [illegible] కూడా [illegible] అధికారులకు తెలిసికూడా మౌ

రంగురంగుల వెలుగుల పండుగ దీపావళి ఐతే

రకరకాల కవితల సందడి పైడిపాటి వారిది

దీపావళి సంచిక తరువాయి

అయితే కొందరు కవులకు దేశభక్తి కవితావస్తువు కాక ఉత్త ప్రచారమనే భావనలేకపోలేదు. దేశభక్తి అంటే వీరికే పడదు. ఒక సుప్రసిద్ధ తెలుగుకవి "కవితలో దేశభక్తి అనేవారినిచూస్తేముక్కు చెవులు కోయబుద్ధివేస్తుంది" అన్నారు. అయితే, దురదృష్టవశాత్తు ఆ కవిపుంగవులే చివరకొక "జాతీయ గీతం" వ్రాయకపోలేదు!

శ్రీ సుబ్బరామశాస్త్రిగారు స్వాతంత్ర్య సమరకాలములోను, స్వాతంత్ర్య సిద్ధిఅనంతరం కూడా అనేక జాతీయ గీతాలు వ్రాశారు. మూర్తీభవించిన జాతీయ తత్వారి కవిత.

జాతీయ కవిత

జాతీయ కవిత్వానికి స్వాతంత్ర్య సిద్ధి మాత్రమే పరిమితి కాదు. స్వాతంత్ర్యానంతరం కూడాజాతికి నవ చైతన్యాన్ని కలిగించి అభ్యుదయపథాన పురోగమింపచేయాలి. గాంధిజీకి కూడా స్వాతంత్ర్యము ఒక లక్ష్యంకాదు. అది వారి ఉద్యమంలో ఒకభాగం మాత్రమే.

'తీయ కవిత్వానికి చిత్తశుద్ధి అవసరం. అతని మనసు నిష్కళంకంగా,ఉద్వేగపూరితంగా వుండాలి. సర్వ సామ్యజీవనానుభూతి వుండాలి. జాతిపున ర్నిర్మాణానికి జాతీయకవి ప్రతినిధికావాలి.కావ్య నిర్మాణాని కవసరమైన ఉదాత్త, విషయ గ్రహణశక్తి కల్పనా చాతురి, రచనా సౌష్టవంకంటే ప్రగతి పూర్వక పరిశీలనా దృక్పథం అవసరం.

అభ్యుదయ కవిత్వానికి మహాకవి శ్రీశ్రీది గురుపీఠంకాగా ప్రగతి సాహిత్యానికి పయిడి పాటి దివారిది ఆచార్య పీఠం అని చెప వచ్చు. వీరి సాహిత్యానికి పున్పాగాంధేయత్వం. గాంధేయతత్వంతో కూడిన జాతీయాభ్యుదయం వీరి లక్ష్యం. దేశపురోగతిని,ప్రణాళికాభ్యుదయాన్ని ఆదృష్టితోనే వీరు వీక్షించారు; శతాధిక గేయాలు వ్రాశారు.

వీరి "ఆగస్టు 15"గీతాన్ని లెనిన్ గ్రాడ్ యూనివర్సిటీ విద్యార్థులు 1959 ఆగస్టు 15 వ తేదీన శ్రీమతి డి. ఆదిలక్ష్మిగారి ఆధ్వర్యములో ప్రసారంచేశారు.

"ఎన్నాళ్ళకు ఎన్నాళ్ళకు
కిన్నా మీ స్వాతంత్ర్యం
అన్నన్నా ఈనాడే
పున్నము లొక వేయి వెలుగు"

అని స్వాతంత్ర్య సముపార్జనం వేయి పున్నములుగా వీరభివర్ణించారు. ఆగీతంలో పారతంత్ర్యాన్ని ఎంత బాధతో సహించారో కూడా అదే గీతములో వెల్లడించారు.

"నరనరాల సడలించిన
తరతరాల దాస్యమ్మే
మరచిపోయి ఈనాడూ
పిరిపిల్చితి మెంత స్వేచ్ఛ?
భరత జాతి ఎన్నాళ్లు
క్కిరి బిక్కిరియై నలిగెను
వరదలైన త్యాగంలో
దొరకెను స్వాతంత్ర్య ఫలం?"

అలాగే జనవరి 26 గురించి వ్రాస్తూ

పెరుగలించె కాంతి రేఖ
భరతజాతి మస్తకమున
పరిమళించె విశ్వంభర
ఇరువది యారవ జనవరి"

అని భారతావని సర్వసత్తాక ప్రతిపత్తిని సాధించడం ప్రతి భారతీయుని మస్తిష్కాన ఒక శాంతి రేఖ ఉదయించినట్లేనని భావించారు. దీనితో అసలు విశ్వంభరమే పరిమళించినటుగా ఉన్నదట. ఔచిత్యతకిది ఉదాహరణ.

ప్రశంసలు

బౌద్ధ వాఙ్మయ బ్రహ్మ శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య వీరి జాతీయ గీతాలుచదివిన అనంతరం నేను మైథిలీ శరణ్‌గుప్తవంటి జాతీయకవిని ఆంధ్రితో చూడగలిగాను" అని తమ హర్షాతిరేకాన్ని అభివ్యక్తించారు.

సుప్రసిద్ధ జాతీయవాదులు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు వీరి "విజయభారతి" కావ్య సంపుటానికి పీఠిక వ్రాస్తూ,ఆధునికజాతీయ గేయ కవులలో వీరగ్రేసరులు" అని తమ తన్మయతను తెలిపారు.

"పద్మ భూషణ"డాక్టర్ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు వారి "జాతీయ భారతి"ని ఆవిష్కరిస్తూ"తమిళనాడుకు సుబ్రహ్మణ్య భారతి ఎట్లో తెలుగునాడుకు సుబ్బరామశాస్త్రి అట్లు"అని ప్రశంసించడమేకాక, డా॥పట్టాభి అధ్యక్షతన 1958 ఫిబ్రవరి 13 వ తేదీన జరిగిన సభలో "కవి సమ్రాట్" అనే బిరుదాన్ని కూడా ఇచ్చారు.

శ్రీ అడుసుమిల్లి పూర్ణచంద్రరావు

"మీ మాటలే మంత్రంబులు" అన్నారు ఆచార్య రంగా. అలాగే శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ బూర్గులరామకృష్ణరావు, తెన్నేటి విశ్వనాథం, శ్రీ పాదకృష్ణమూర్తి శాస్త్రి, ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య కల్లూరి చంద్రమౌళి, ప్రభృతులు శ్రీ సుబ్బరామశాస్త్రిగారు ఆంధ్రప్రజాహృదయస్థాన కవులని వీరి కవిత ప్రజల హృదయాలలోకి సూటిగా చొచ్చుకొని పోతుందని ప్రశంసించారు. పండితులచేత, జన సామాన్యులచేత, ప్రభుత్వాధినేతల చేతకూడ ప్రశంసించబడడానికి కారణంవారి కవితలోని జాతీయ భావనా వైశిష్ట్యమనే చెప్పాలి.

ప్రగతి సాహితి

శ్రీపయిడిపాటి సుబ్బరామశాస్త్రిగారిని ప్రగతి సాహిత్యాచార్యులు అనినపుడు ప్రగతిసాహిత్యం అంటే ఏమిటో నిర్వచించడం అవసరం. అయితే కొన్ని కొన్ని ఉద్యమాలను నిర్వహించడంకష్టం. భావకవిత్వం,అభ్యుదయ కవిత్వాల నిర్వచనమే ఇంతవరకు స్పష్టము కాలేదు.

ప్రగతి సాహిత్యమంటే కేవలం దేశభక్తి ప్రపూరితమైన కవితమాత్రమే కాదు.

అంతకు పూర్వము ఉన్నదానికి భిన్నత్వాన్ని ప్రతిపాదించిన కారణముగానే ఆయా స్వరూపాలను సాహితీవేత్తలు కొంతవరకు నిర్వచిస్తున్నారు. అలాగే ప్రగతి సాహిత్యముఅనే పదానికి, గాంధీజీప్రభృతులు దర్శించినట్టు సర్వతోముఖమయిన దేశాభివృద్ధిని విశ్వశ్రేయస్సుకు భంగం కలుగకుండ శాంత్యహింసలతో సాధించి సశాస్త్రీయ పథంలో నవ్యమానవ సమాజంలోని హెచ్చుతగ్గులను రూపుమాపిసమస్త మానవాళికి-కూడు, గుడ్డ, విజ్ఞానం అందుబాటుచేసే కృషికి దోహదించేదే అని నిర్వచించవచ్చు.

ప్రగతి సాహిత్యంలో దేశమార్గాన్నే కవులు స్వీకరిస్తారు. ఆకారణంగా ప్రజాసామాన్యానికి ఇది అందుబాటులో వుంటుంది. ప్రచారము, ప్రబోధము దీనిలో వున్నా, రామణీయకత, రసజ్ఞత, భావ లాలిత్యం కూడా వుంటుంది. ఆనందాహ్లాదాలతోపాటు ప్రయోజనాత్మకప్రబోధం వుంటుంది. వాస్తవికత, ఆదర్శం సమిశ్రితం.

సుబ్బరామశాస్త్రిగారు తమ ముందుతరం వారితో పాటు స్వరాజ్య సంపాదన, తెల్లవారిపై తిరుగుబాటును సూచించే దేశభక్తి గీతాలూ రచించారు, స్వాతంత్ర్య సిద్ధి వెనువెంటనే జరిగేజాతిపునర్నిర్మాణము ఎలావుండాలో లక్షించారు.

శ్రీశాస్త్రిగారు గాంధితత్వాన్ని జీర్ణించుకోవడమేకాక ప్రకాశం, పట్టాభి, కాళేశ్వరరావు ప్రభృతులతో అతి సాన్నిహిత్యం నెరపారు. పంచాయతీబోర్డు అధ్యక్షులుగా, సహకార సంఘాల ప్రతినిధిగా సాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనోభీష్టాన్ని ఆకళించుకొన్నారు. ఇవి, వారిలో నూతన నవ్యభావ సంచలనాన్ని కలిగించాయి.

భారత పంచవర్ష ప్రణాళిక సలహాదారుగా శ్రీ కోటంరాజు రామారావుగారు ఇండియాఅంతా పర్యటిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి ఆంధ్ర రచయితలను కలుసుకొన్నారు. ప్రభుత్వం తరఫున శ్రీ శాస్త్రిగారిని, మరికొందరిని నాగార్జునసాగర్ మొదలయిన ఉత్తేజకర ప్రదేశాలకు తీసుకువెళ్ళి చూపించారు. ఈ పర్యటన దేశప్రగతిని గమనించడానికి అధికారకాశాన్ని కల్పించింది కేవలం ప్రభుత్వము. ప్రచారంగా కాక ప్రజలనుజాతీయ తత్వ దృష్టితో ప్రణాళికోన్ముఖులను చేయడానికి ఈ సందర్భములోనే అనేకజాతీయాత్మక ప్రగతి గీతాలను రచించారు.

దేశభక్తి సంకీర్తనం,దేశనాయకులకు ప్రోత్సాహం, నైతికప్రబోధం, దేశ సమస్యల పరిశీలనం, దేశ పునర్నిర్మాణ విధాన సూచనం, వసుధైక కుటుంబం లక్ష్యం-మొదలయినవి శాస్త్రిగారి ప్రగతి కవితకు వస్తువులు. దేశాభివృద్ధిని తత్త్వదృష్టితో పరిశీలించడం వీరి ప్రత్యేకత.

"సంఘమ్ముతో వ్యక్తి
సంఘమ్ము జాతితో
జాతి కింకొక జాతి
సహకార మది లెస్స"

అంటూ, సహకారోద్యమాన్ని కేవలం పరపతి సంఘాల వరకే సంకుచిత పరచకవిశాల దృష్టితో వీక్షించారు.

అలాగే చేనేత పాదుపు,ఖాదీ పారిశ్రామికోద్యమాలు; ఖాదీ, వ్యవసాయం, పంచాయతి, ఆయుర్వేదం,గ్రంథాలయం, గోవు మొదలైన నిత్యజీవితాని కనుబంధించబడిన ప్రతిభాగాన్నీ తీసుకొని వాటికి కావ్యత్వాన్ని కల్పించారు. ప్రగతిసాహిత్యంలో ఇది ఒక భాగంమాత్రమే.

సమగ్రత

వీరి సాహిత్యంలో వివిధరంగాల సమగ్ర పరిశీలనం కానవస్తుంది. భావిపౌరులయిన బాలురనుగురించి

"భావి భారత పౌరులార
తావి చిమ్మే పూవులార
పలుకు పలుకున తేనె
లొలికే పాటపాడండి"

అని, అఖండ భారత స్వరూపాన్ని ఆచిరుతలకు వివరించి,

"దిద్దుకోండి ఈ దేశాన్ని సరి
దిద్దుకోండి మీ రాజ్యాన్ని"

అంటారు.

"పుట్టినా వీ భరత దేశాన చేత
పట్టినావా గీత ఎపుడైన?
భారతీయుడ నేనె అంటావు నీవు
భారతం సగమైన చదివావ?"

అని భారతీయులను-అధునాతనులను-ఆత్మపరీక్షకు గురిచేస్తారు.

వీరి కవితలో భావి సంఘటనలు కూడా ఒకొక్కచోట సృజించబడతాయి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో

"రాదురాదురా రాష్ట్రం ఆంధ్రుడా
వృథా కంఠశోష
విశ్వ దృష్టితో తెలుగు తమ్ముడు
వెనుకకు పడ్డాడ!
"జపాను దెబ్బకు తుఫాను దెబ్బకు
మనమే చెడ్డాము
మోయలేని సొమ్ములె చందాలుగ
మనమే ఇస్తాము!
లేరా తమ్ముడ తేరా రాష్ట్రం
పరాపేక్ష వద్దు
ఒక్కడవే నీవొక్కడవే నీ
దిక్కు చూచుకోర!"

అని హెచ్చరించారు.

వైనా భారత ఉత్తర సరిహద్దులను ఉల్లంఘించిన వెంటనే దేశప్రజకు హోషియారిచ్చినప్రప్రథమ తెలుగు కవిసుబ్బరామశాస్త్రిగారే.

"దురాక్రమించే పరాయి సేనను
పరాక్రమించి తరమండి
ఉరిమి ఉరుముల మెరసి మెరపుల
శత్రువుపై గర్జించండి శాత్రవుల
నిర్జించండి!"

అంటు అనేక గేయాలు రచించారు. వీటన్నిటినీ "విక్రమ భారతి" గా సంపుటీకరించారు.

ఈవిధముగా బహుముఖాలుగా జాతీయతా స్వరూపాన్ని, ప్రగతిని ప్రవచించి, ప్రగతి సాహిత్యాచార్యులుగ, శాత్త్వికులుగ, తమ అసంఖ్యాక గీతికలలో దర్శనమిస్తారు శ్రీశాస్త్రిగారు.

వీరి ప్రతి గేయం ధ్వని ప్రధానమై, లయబద్ధమై ఒక విధమైన ఊపునిస్తూ వుంటాయి. తెలుగుతనం వీటిలో, వీరిలో ఒట్టిపడుతూ వుంటుంది.ఒకొక్కచో ఆవేశం అధికంగా కానరావచ్చుగాక, సరళమయిన, చిన్న చిన్న పదాలతో కవిత నల్లడం వీరిసొత్తు. అన్ని గీతికలు సంగీత పరిచయం ఏమాత్రం లేనివారికి సయితం పాడుకోవడానికి అనువుగా అందంగా ఉంటాయి. "విదంగా పాడినా వీరిగేయాలు పాడుకావు" అని ఒకసారివాట్యాచార్యబి.వి. ప్రశీనరసింహారావుగారు చమత్కరించారు.

శ్రీయుతులు మంగళంపల్లిబాల మురళీకృష్ణ, రజనీకాంత్, ముసునూరు వెంకటరమణ, బి. వి. నరసింహారావు, దుర్గాప్రసాద్, ఎన్. సి.వి. జగన్నాథాచార్యులు, గోవిందాచారి;శీమతులు సరస్వతి. వింజమూరి లక్ష్మి, శ్రీ రంగం గోపాలరత్నం, వై. శారదాదేవి, వారణాసి కామాక్షి, పి. రమణకుమారి ప్రభృతులనేకలు మృదు మధురం గాభావానుబద్ధంగా గానం చేస్తుంటారు.

వీరి జాతీయ గేయసంపుటాల నన్నిటిని ప్రభుత్వంకొని చౌకవెలకు ముద్రింపించి విపుల ప్రచారంలోకి తేవడం అవసరం. ప్రగతిసాహిత్యాన్ని సమాదరించడం ప్రజా ప్రభుత్వం కనీసధర్మం.

చెవిటివారైన వయోజనులకు చదువుచెప్పే పద్ధతులు

1944లో బ్రిటన్‌లో అమలులోనికి వచ్చిన విద్యాచట్టం ప్రకారం రెండు సంవత్సరాల వయస్సు వచ్చినప్పటి నుంచీ చెవిటిపిల్లలను పాఠశాలలకు పంపించవచ్చు. అయిదు సంవత్సరాల వయస్సు వచ్చినప్పటి నుంచీ విధిగా పాఠశాలకువెళ్ళి 16 సంవత్సరాల వయస్సు వచ్చేవరకూ చదువునేర్చుకొని తీరాలి ఈచట్టం ప్రకారం చెవిటిపిల్లలు. 19 సంవత్సరాల వయస్సు వరకూ ఇష్టమైతే పాఠశాలలో ఉండవచ్చు ఇట్టి బిడ్డలు.

బాగా చెవుడు వచ్చిన ఒక బిడ్డ పాఠశాలకు వెళ్లవలసిన వయస్సులోగా వినడంలోకొంతశిక్షణపొంది ఉండకపోతే అట్టి ఇతర బిడ్డలకంటే పాఠశాలలో శిక్షణపొందేటంత కాలమూ, నాలుగు సంవత్సరాలు వెనుకపడి పోతాడు.

తన ఈడు బిడ్డలకు తెలియవలసినన్ని పదములు తెలియవు ఇట్టి బిడ్డకు భాషా పరిజ్ఞానం చాలినంత ఉండదు. అంటేకాదు- మాటలఅర్థం ఇట్టి బిడ్డకు తెలిసేట్టు చెప్పడం-నేర్పడం చాలా శ్రమతోకూడిన పని అవుతుంది.

పదిమంది చెవిటి పిల్లలను కలిపి ఒక తరగతిగా విద్యాశిక్షణఇస్తారు. అంటేవిడివిడిగా ఒక్కొక్కవిద్యార్థి గురించి ఎక్కువశ్రద్ధ వహించే వీలుంటుంది.

ఇంకొక రకముగా పరిశీలించుదాము ఈసమస్యను పసిబిడ్డగాఉన్నపుడు వినడములో కొంతశిక్షణ పొందితే. అట్టి సౌకర్యము తల్లిదండ్రులు ఏర్పాటుచేయగలిగితే, ప్రత్యేక శిక్షణపొందిన ఉపాధ్యాయులు నిర్వహించే శిక్షణతరగతులలో-నర్సరీ తరగతులలో రెండు సంవత్సరాలు చెవిటి బిడ్డ శిక్షణ పొందితే మామూలు బిడ్డలకంటే ఇట్టి బిడ్డ చదువులో మరీ వెనుకపడే అవకాశం ఉండదు.

సరళమైన నిబంధనలు

రకరకాల సంస్థల యాజమాన్యంలో బ్రిటన్‌లో చెవిటిబిడ్డల పాఠశాలలు అభివృద్ధి చెందినవి. కాబట్టివిద్యాబోధన పద్ధతులలోనూ నిర్వహణపద్ధతులలోనూ వైవిధ్యం ఉండడం సహజము. ఇదుగో ఈ పద్ధతులలో యీ ప్రమాణాల ప్రకారమే విద్యాబోధన జరిగితీరాలనే ఆచారంలేదు బ్రిటన్‌లో. కాకపోతే ఇట్టి పాఠశాలలనువిద్యాశాఖ ఇన్‌స్పెక్టర్లు అప్పుడప్పుడు తనఖీచేస్తారు వారిఅనుమతిలేకుండా అధికార గుర్తింపూ, ప్రభుత్వ ధన సహాయమూ లంభించవు.

అయినా చెవిటి బిడ్డలకు విద్యాశిక్షణఇచ్చే ఉపాధ్యాయుల శిక్షణ పద్ధతులలో ఈనాడుచాలాసామ్యం కనిపించుతుంది. పోతే చెవిటి బిడ్డలకు విద్యనేర్పే పద్ధతులలోతేడాలు చాలా వరకూ బయటికి కనిపించే వేగాని నిజమైన వ్యత్యాసాలుకానే కావు. కాకపోతేపాఠపాఠశాలలూ కొత్త పాఠశాలలూ, బిడ్డలు నివాసం ఉండే పాఠశాలలూ, తదితర పాఠశాలలూ, పట్టణపాఠశాలలూ గ్రామీణ పాఠశాలలనే వ్యత్యాసం ఉంటుంది.

రోగర్ సిడెన్‌హామ్

ప్రత్యేక నివాస పాఠశాల

ఇప్పటి సౌకర్యములు ఒక విషయంలో అసమగ్రము అనవచ్చు. సాంఘికంగా లేదా మానసికంగా లోపములుండే చెవిటిబిడ్డలకు చాలినన్ని శిక్షణసౌకర్యములులేవు.మనస్తత్వ శాస్త్ర పద్ధతులలో ఇట్టి బిడ్డల పరీక్ష శ్రవణ చికిత్శాలయాలలో బాగా జరుగుతుంది, కానీ, చెవిటి బిడ్డల సంక్షేమ కార్యక్రమాలలో క్షుణ్ణంగా శిక్షణపొందిన కార్యకర్తలు చాలినంత మందిలేని కారణాన పరీక్ష తరువాతఇట్టి చెవిటి బిడ్డల చికిత్సజరుగవలసినంతగా జరగడంలేదు.

ఈలోపమును తీర్చేందుకే, ఇట్టి చెవిటి బిడ్డలనివాసం ఉండి చదువు నేర్చుకునే ప్రత్యేక పాఠశాలను చెవిటివారి సంక్షేమానికి కృషిచేసే రాయల్ ఇన్‌స్టిట్యూట్ నిర్మించనున్నది. ప్రపంచమంతటిలో రాకపోయినా బ్రిటన్‌లో ఇట్టిపాఠశాలలలో ఇదే మొదటి దవుతుంది.

మొత్తంమీద విద్యాబోధనసౌకర్యములు చక్కగాఉన్నవి, పద్ధలను చక్కగా వర్తింపజేస్తున్నారు అయితే పాఠశాలల్లో ఉండగానే ఇతోధిక భాషాజ్ఞానం అలవరిచి, ఆధునిక జీవిత వాస్తవాల దృష్టిని అలవరిచితే పాఠశాలతో చదువు తరువాత చెవిటిబిడ్డలు ఎదుర్కొనే సమస్యలలో చాలా సమస్యలు పరిష్కారమవుతవని ఒక వాదన ఉన్నది.

చెవిటిబిడ్డల విద్యాశిక్షణగురించి చాల కాలముగా వాదోపవాదాలు జరుగుతున్నవి. ఆదిలో కొంతమంది స్త్రీపురుషులు చేసిన విశేషకృషి ఫలితంగా చెవిటి బిడ్డల విద్యాశిక్షణ పద్ధతులు చాలా అభివృద్ధిచెందినవి, పరిశోధనలూ. ప్రయోగముల ఫలితంగా వచ్చేదశాబ్దములో యీ విద్యావిధానంలో చాలామార్పులు వచ్చే అవకాశం ఉన్నది,

చెవిటి బిడ్డల విద్యాబోధనలను గురించిన పరిశోధనలలో కాలమంతా వినియోగించగలిగేందుకు ఇప్పటి ఉద్యోగానికి నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయము అధ్యాపకుడు ఆచార్య ఎమ్.ఎమ్, లెవిస్ రాజీనామా ఇవ్వనున్నారు. చెవిటిబిడ్డల విద్యాబోధన సమస్యలను గురించి రెండు సంవత్సరాలు పరిశోధనలు చేస్తారు. వినికిడిలోపం ఉండేబిడ్డలు ధారాళంగా ఎందుకని మాట్లాడలేకపోతున్నదీపరిశీలిస్తారు. వేళ్ళతో పదములను వ్రాసేపద్ధతీ, సంకేతములతో విషయ వివరణపద్ధతీ కూడా ఉంటవి ఈ పరిశోధనకార్యక్రమంలో.

వయోజనుల సమస్యలు

బాగా వినగలిగిన బిడ్డలువయోజనులయ్యేప్పటికి కొన్ని సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది. పాఠశాలలో చదువు పూర్తిచేసి ఉద్యోగంలో చేరేవారు సాంకంగా

రాష్ట్రబాలలు మరియు యువచిత్రకారుల పోటీ

సిద్ధిపేటలో లలితకళాసమితి నిర్మాణం

మెదక్, నవం 18

సిద్ధిపేట లలితకళాసమితిరాష్ట్రములోని బాలలు మరియు యువ చిత్రకారుల చిత్రకళా ప్రదర్శనము జనవరి 1964 లో జరుపుటకు నిశ్చయించినది. ఈప్రదర్శనము రెండుభాగములుగా యేర్పాటు చేయబడును. ఒకటి బాలలవిభాగం రెండవది యువ చిత్రకారుల విభాగము. బాలల ఉత్తమ చిత్రములకు నిర్ణీత వయస్సు ననుసరించి 20 బహుమతులు,ప్రశంసా పత్రములు మరియు యువకళాకారుల ఉత్తమ కృతులకు 10 బహుమతులు నొసంగబడును. బాలలు, యువకళాకారులు తమ తమ చిత్రములనుపంపి ప్రదర్శనము జయప్రదముచేయగలరని కోరుతున్నాము.

పోటీలలో పాల్గొనువారు తమ చిత్రములను పంపు చివరితేది 10-1-1964. ప్రదర్శనమునకు పంపు చిత్రములకు ఏలాంటిప్రవేశరుసుములేదు. ప్రదర్శనానంతరం తమ చిత్రములను తిరిగి పంపుటకు తగినన్ని తపాళబిళ్ళలను జతపరుచవలయును. పోటీలో పాల్గొను బాలల వయస్సు 6 సం॥ల నుండి 16 సం॥ల వరకుండవలెను. 16 సం॥ లకు మించినవారు యువచిత్రకారులుగా పరిగణింపబడుదురు. ఒక పోటీదారు 5 చిత్రములవరకు పంపవచ్చును. చిత్రములు పెన్సిలుతో వేసినవి కాక అన్నిరకములైన చిత్రములు పోటీకి అర్హములు, చిత్రములు 8" × 10" సైజుకన్న తక్కువ మన్నవి పోటీకి అంగీకరించబడవు. ప్రతి చిత్రము యీ క్రింది వివరములు కలిగియుండవలయును.

చిత్రకారుని పూర్తి పేరు, మరియు విలాసము, చిత్రము పేరు వయస్సు.

పోటీ: పంపుచిత్రము క్రింది విలాసమునకు పంపవలయును, కార్యదర్శి లలితకళాసమితి పి. ఓ, సిద్ధిపేట మెదకుజిల్లాఆంధ్రప్రదేశ్.

చేసుకోవలసిన సర్దుబాట్లు చాలా ఉంటున్నాయి. చెవిటి బిడ్డకుకూడా ఉన్నాయి ఈసమస్యలు. అయితేఒకతేడా-చాలా క్లిష్టంగా ఉంటాయి ఈ సమస్యలు వారికి. ఎందుచేత? తన భావాలను ప్రకటితంచేసే శక్తి పరిమితం కనుక, చెవిటివారైన వయోజనుల సమస్యలను గురించిన పరిశోధనలు బ్రిటన్‌లో లేకపోవడం ఆశ్చర్యమే. మాంచెస్టర్ విశ్వవిద్యాలయాలు జరిగించే మూడు సంవత్సరాల పరిశోధన కార్యక్రమం సరిచేస్తుంది ఈ లోపమును.

వయోజనులైన చెవిటి బిడ్డలలో కొందరు పాఠశాల నుంచి బయటి ప్రపంచంలోకి రాగానే తదనుగుణంగా, సంతృప్తికరంగా నర్దుబాటు చేసుకొనలేకపోతున్నారు. జీవితంలో స్థిరపడలేరు-గడ్డు సమస్యలుగా తయారవుతున్నారు. ఈ సమస్య పరిష్కారమునకు రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది డెఫ్ ఒక ప్రయోగమును సంకల్పించినది. నివాస శిక్షణ కేంద్రమును నెలకొల్పినది. వారిలోపమును సరిచేయడానికి దోహదపడేపరిసరములనునెలకొల్పుతారు.

ఇట్టి కేంద్రము అవసరమని చెవిటి బిడ్డల సంక్షేమ కార్యకలాపాలలో పనిచేసే కార్యకర్తలు చాలా సంవత్సరాలుగా భావించుతున్నారు. తమ ఆవాసములనుంచి వేరుచేసి, ప్రత్యేక పరిసరములలో శిక్షణఇస్తే తప్ప జీవితంలో స్థిరపడే అవకాశములేని చెవిటిబిడ్డల ఉదంతములు చాలా ఉన్నవి గతంలో.

బ్రిటిష్ ప్రభుత్వ కార్మికశాఖ సహకారంతో జరుగుతున్నది ఈ ప్రయోగము. నేరాలు చేసిన చెవిటి యువకులు ఇక ముందు అట్టి నేరములను చేయకుండా నిరోధించడంతోకాక, అసలు చిక్కులలో పడకుండా చేయడమే యీ ప్రయోగం ఆశించుతున్న లక్ష్యం.

కుతుబ్ షాహీలనాటి గోలకొండ దుర్గము

గోలకొండ కోట ఆంధ్ర దేశపు పూర్వవైభవాన్నిచాటుతుంది. భారతదేశము "రత్నగర్భ" యని చాటినదీ నగరమే! పదమూడవ శతాబ్దంలో కాకతీయ చక్రవర్తిణి అయిన రుద్రమదేవి రాజ్యములో గోలకొండఒకచిన్నకోటగావుండేది. ఈ నగరము అత్యున్నత స్థితిలో వున్నపుడు కూడా ఆంధ్రసామ్రాజ్యములోనే ఉండేది. కనుక గోలకొండ సుల్తానుల పరిపాలనలో వర్ధిల్లినను, ఆంధ్రమాత ఔన్నత్యానికి నిదర్శనం.

ఇది హయిద్రాబాదు నగరములోనిది కాకపోయినను, హయిద్రాబాదునకు పూర్వపు రాజధాని యగుటచేత ఈనగరమును చూడవచ్చిన పలువురు ఈ దుర్గమును చూచివత్తురు. ఇది యిపుడు శిథిలావస్థయందున్నను, ఒకప్పుడు మహావైభవముతో తులదూగుచూ శత్రుదుర్భేద్యమయి యుండెనని చూపరులకు పొడగట్టును.

మొదటదేవగిరి పాలించిన యాదవరాజులును, తర్వాత ఓరుగల్లును (ప్రస్తుతపు వరంగల్) పాలించిన కాకతీయులును ఈదుర్గమును పాలించినట్టు పెక్కుఆధారములుగలవు. క్రీ. శ. 1364 లో కాకతీయులనుండి బహమనీసుల్తానగు మహమ్మద్ షా దీన్నిపశపర్చుకొని మహమ్మద్ నగరమని పేరు పెట్టెను. క్రీ, శ. 1512 లో కుతుబ్ షాహీ వంశపు సుల్తానులు గోలకొండను రాజధానిగా చేసుకొని, స్వతంత్ర రాజ్యమును స్థాపించి క్రీ. శ. 1687 వరకు పాలించిరి. ఆతరువాత ఔరంగజేబు దీనినిఆక్రమించుకొని మొగలాయి సామ్రాజ్యములో కలిపివేసెను. ఈదుర్గము సముద్రమట్టమునకు 400 అ. ఎత్తుగల రాతి ప్రదేశమువయి కట్టబడినది. దీని చుట్టుకొలత 7 మై. దీని చుట్టును 8 ప్రకారములుకలవు. ప్రకారముల వెలుపల కందకమున్నది. సింహద్వారమునకు కుడితట్టు నుండి అర్థచంద్రాకారముగా మెట్ల వరుస కొండకొనకు పోయినది. అక్కడి సభామందిరము అందముల చిందు చుండును. ఈ సభామందిరము మధ్యనిల్చొని చప్పట్లుచరచినచో ఆ శబ్దముస్పష్టముగాప్రకంపిస్తుంది. కాని, ఆసభామండపానికి ఒక సె.మీ. దాటిన ధ్వనిప్రకంపము అసలుండదు. 16వ శతాబ్దపు భారత దేశపు విజ్ఞానశాస్త్రానికి ఈమండపం చక్కని తార్కాణం. ఇందుగల మరొక విశేషమేమిటంటే ప్రకంపితధ్వని అన్నిటికన్న ఎత్తైన దర్బారుహాలు మీదనున్న సింహాసనము మీదకు, ఆచుట్టు 1అ. మేరకు వినిపిస్తుంది.దర్బారుహాలు ఈమండపానికి కనీసం 2 మై. దూరంలో 2000 అ. ఎత్తుననున్నది.

కోటలోనికి ప్రవేశము

కోటలోని విశేషాలను చూడటానికి కుడివైపునుండి బయలుదేరి ఎడమవైపుగుండా మండపానికి చేరాలి. కొద్దిగా దూరము పోగా స్త్రీల శవస్నానశాల వుంటుంది. ఇది ఎందుకంటే గోలకొండ పాదుషాలు ఫియా శెగకు చెందినుదున వారి ఆచార ప్రకారము శవాలను సమాధిచేసేముందు శుభ్రంగా స్నానంచేయించాలి కొద్దిదూరము పోగా గోలకొండ ఏడవ సుల్తానైన తానీషా అతని మంత్రులైన అక్కన్న మాదన్నల కార్యాలయము కనిపిస్తుంది. ఇంకా కొద్ది దూరముపోగా గోపన్న (రామదాసు) బందీగృహ మున్నది. 12 ఏళ్ళు నిర్బంధంలోవున్న రామదాసు గోడమీద గీచిన రామలక్ష్మణుల మూర్తులు ఎర్రగా సింధూరముతో ప్రవాసిన బొమ్మల మాదిరిగా కనుపిస్తాయి. యింకా పయికెళ్ళితే సుల్తానుల కోశాగారం మరియు కాళీకాలయం గోచరిస్తాయి. కాళీకాలయమునకు కుడి ప్రక్కగా 10 మెట్లెక్కిన తర్వాత కోటకు వళ్ళిమాన అందమైన పెద్ద ఫిరంగివుంది. దానిమీద దానిని తయారుచేసిన వానిపేరు మొదలగునవి పారశీక భాషయందున్నవి.

బరాదరి

కొండచివర పంచెండు ద్వారాలు కలిగియున్న దర్బార్ హాళ్ళొకటుంది. అందు సింహాసనం పయి సుల్తాను కూర్చునేవాడు. రెండువైపుల అంతఃపుర కాంతలు కూర్చునే ఏర్పాట్లున్నవి. ఈ దర్బారుహాలు క్రింది అంతస్తులో వుంది. చక్రవర్తి కూర్చునే స్థలానికి ఎడమదిక్కుగా ఒక సొరంగ మార్గముండేది. ఈసొరంగ మార్గము హైదరాబాద్ నగరములోని ఘోషామహాల్ వద్దకు వెడుతుందని చెప్తారు. ఆసొరంగములోనికి ప్రవేశించినవారు, జంతువులు మొదలైనవి తిరిగి రాకపోవడం వలన, తర్వాతి ప్రభు

శ్రీ

కె. జగన్నాథరెడ్డి బి.ఏ.

త్వమువారు ఆద్యార్యాన్ని మూసివేశారట! ఈదర్బారుహాల్ పయికి పోవుటకు ఈమెట్లు పయిఅంతస్థులోని రాతి సింహాసనము దగ్గరకి తీసుకు వెళతాయి. దానిపయి కూర్చుని సుల్తానులు సాయంవేళ ప్రకృతిని తిలకిస్తుండేవారు. ఔరంగజేబు గోలకొండను ముట్టడించినపుడు ఆఖరు సుల్తాన్ అగుతానీషా ఆసింహాసనముపయి కూర్చుని యుద్ధం చూస్తూ, ఆజ్ఞలను జారీచేస్తుండేవాడట! ఇక్కడి నుండి హైదరాబాద్ నగరము కనిపిస్తుంది. చార్‌మీనార్ మక్కా మసీదు ఉస్మాన్‌సాగర్ మొదలైనవి అన్నీ కనుపిస్తాయి. ఈ మందిరాన్నంతటిని "బరాదరి"అంటారు.

భాగ్యనగరు

కొండ దిగువభాగంలో అంతఃపురాలు న్నవి. ఈమందిరాలన్నీ మూడేసి అంతస్థులవి. ఇపుడివన్నీ నల్లగా కనుపిస్తాయి. వీటినడుమ సిథిలస్థితిలో ఛాంబెన్ వుంది. ఈ మందిరాల పయిఅంతస్థులలో కుతుబ్ షాహి రాజులు ఇతర స్త్రీలు నివశిస్తుండేవారు. క్రిందిభాగాలు రాజస్థానాలుగా ఉపయోగింపబడుతుండేవి. దక్షిణంగా వున్న మందిరాలన్నీ "భాగ్యమతి భవనాలు" అంటారు. వీటిలో మహారాణి భాగ్యవతి వుండేది. ఆమె హిందుకాంత. అపురూపలావణ్యవతి; కళావతి; మూడవ సుల్తాను "ఇబ్రహీం కులీకుతుబ్ షా" (ఇతనినే మల్కి భరాము డంటారు.) ఇతని కుమారుడైన మహమ్మద్ కులీకుతుబ్ షా (క్రీ. శ 1590-1612) రాణి. యిప్పటి చార్‌మినారున్న ప్రాంతంల

రష్యాను అపమార్గం పట్టించడానికి చైనా విఫలప్రయత్నం

"సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు చైనాకు వ్యతిరేకంగా. భారతదేశంతో చేతులు కలపడంలో ఆంతర్యాన్ని" వివరించే ఒక సుదీర్ఘమైన వ్యాసాన్ని "పెకింగు పీపుల్సు డెయిలీ"పత్రిక యీమధ్య అంటే [illegible] యీనెల 2వ తేదీ సంచికలో ప్రచురించింది. భారతచైనా సరిహద్దు సమస్యపై యీనెల 19వ తేదీన "ప్రావ్ డా"లో ప్రచురితమైన వ్యాసానికి యిది సమాధానం" భారత-చైనా సరిహద్దు సమస్యను బలప్రయోగం ద్వారానే చైనా పరిష్కరించుకోవాలని కోరుతోందనీ, శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న అభిలాష చైనాకు లేనేలేదని" "ప్రావ్ డా" పత్రిక ప్రచానందుకు పెకింగు పీపుల్సు డెయిలీకి అమితమైన కోపం వచ్చింది.

"సోవియట్ నాయకులకు మార్క్సు సూత్రాలూ, సిద్ధాంతాలపై విభేదా లేర్పడిన ముఖ్యమైన అంశాలలో భారత-చైనా సరిహద్దు సమస్య ఒకటి" అని పీపుల్సు డెయిలీ ఒప్పుకుంది. భారతచైనా సరిహద్దు సమస్యపై సోవియట్ విధానం మొదటి నుంచీ ఒకేవిధంగానే వుందని సోవియట్ ప్రభుత్వం సెప్టెంబరు 21వ తేదీన ప్రకటించి యున్నందున, అసలు యీ సమస్య పుట్టుపూర్వాలూ, మొదట్లో సోవియట్ రష్యా వైఖరి, యీసమస్యపై చైనాకూ-సోవియట్ రష్యాకూ ఎలా భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి-అన్న విషయాలను బహిరంగపరచవలసి వచ్చిందని చైనా వ్యాసం వ్రాయడానికి ఆపతిక కారణం చెప్పుకుంది.

ఒక్కమాటలో అవ్యాసం సారాంశమిది. భారత-చైనా సరిహద్దుసమస్యపై సోవియట్ నాయకులు చెప్పిందంతా అసత్యం. "సత్యానికి సర్వదా కట్టుబడి వుండే" చైనీయులు చెప్పిందే నిజం.

భారతదేశంతో సరిహద్దు వివాదాన్ని శాంతియుత పద్ధతులలోనే పరిష్కరించుకోవలసిందనీ, బలప్రయోగానికి దిగవద్దనీ సోవియట్ యూనియన్ యిచ్చిన సలహాను కమ్యూనిస్టు చైనా పాటించలేదనీ, భారతదేశంపయి దండెత్తాలన్నది చైనా పుట్టుకనుట్టిన బుద్ధే అని స్పష్టమవుతోంది.

చైనావయియుద్ధాన్ని ప్రారంభించినది తామునమ్మటం లేదని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవు 1962 డిసెంబరు 12వ తేదీన ఒక ప్రకటన చేశారు.

కాని చైనీయులు నిజాన్ని సహించలేదు. మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చిన ప్రబుద్ధులని వారు శ్రీకృశ్చేవును దుయ్యబడుతున్నారు. ఆయన ప్రకటన పీడిత ప్రజల అంతర్జాతీయ వాదానికి పూర్తిగా విరుద్ధమని వారు వర్ణించారు

చైనీయుల బుద్ధి ఏమార్గంలో పోతూ వుంటుందో సోవియట్ నాయకులకు బాగా తెలుసు, ప్రపంచరాజ్యాల మధ్య ఆణుయుద్ధాన్ని నివారించేందుకు అవకాశంలేదని, ప్రపంచ యుద్ధం అనివార్యమనీ చైనా గట్టినమ్మకం. అందుకే, అంతర్జాతీయ ఉద్రిక్తతలను తగ్గించేందుకు యిటీవల జరిగిన కృషిని చైనా హేళన చేస్తోంది.

అంతర్జాతీయ ఉద్రిక్తతలను తగ్గించడంలో కొంతవరకూ సాఫల్యం సాధించినందుకు చైనా నాయకులు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంపయి కారాలూ, మిరియాలూ నూరుతున్నారు.

చైనా అసత్య ప్రకటనలు

రష్యా నాయకుల శాంతి ప్రయత్నాలకు ప్రతిక్రియంగా చైనా కమ్యూనిస్టు నాయకులు భారతదేశ సరిహద్దులలో ఉద్రిక్తత పెచ్చు పెరిగేలా చెయ్యాలని నిర్ణయించుకొని ఇండియా సరిహద్దు పొడుగూతా సైనిక కార్యకలాపాలు తీవ్రతరం చేశారు. 1959ఆగస్టు 25వ తేదీన పెద్ద చైనా పటాలం ఒకటి నేఫాలోని సుభాన్సిరీ విభాగంలో భారత సరిహద్దు అతిక్రమించి ఒక్కసారి లోపలికి చొచ్చుకొని వచ్చింది. భారత సైనికులపయి కాల్పులు జరిపి లాంగ్జూలోని ఇండియా సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని ఆక్రమించుకొన్నారు.

లాంగ్జూలోని తనిఖీ కేంద్రంపయి అవిధంగా ఆకస్మాత్తుగా పెద్దపెట్టున దాడిజరిపిన తర్వాత చైనాప్రభుత్వం 1959 సెప్టెంబరు 6వ తేదీన సోవియట్ ప్రభుత్వానికి భారతదేశపు అభివృద్ధి నిరోధకులు 1959ఆగస్టు 25వ తేదీన చైనా-భారత సరిహద్దున మొట్ట మొదటగా సాయుధ సంఘర్షణకు తలపడ్డారని పచ్చి అబద్ధం చెప్పడానికి ఎంతమాత్రం వెనకాడలేదు. అయితే చైనా సరిహద్దు కేంద్రంపయినే భారతదేశం దాడి జరిపినదంటూ తాము కల్పించి చెప్పిన కట్టుకథ ఎంత అర్థరహితం గా, ఎంత సత్యదూరంగా ఉన్నదో చైనా ప్రభుత్వానికి తెలుసును. అందువల్లనే ఇండియా-రష్యా దేశాల మధ్య ద్వేషభావం రేకెత్తించడానికిగాను చైనా ప్రభుత్వం రష్యా నాయకులతో కేవలం కమ్యూనిజాన్ని, చైనాను వ్యతిరేకించే ఉద్దేశంతో భారత ప్రభుత్వమే సరిహద్దు సంఘర్షణకు పురికొల్పుతున్నదని చెప్పుకొన్నది.

ఎస్. స్వామి

చైనా నాయకులు ఆడుతున్న ఈ కపట నాటకాన్ని రష్యా ప్రభుత్వం వెంటనే పసికట్టింది. 1959 సెప్టెంబరు 9వ తేదీన రష్యాప్రభుత్వం చైనాప్రభుత్వానికి ఈ వివాదం ఒక పెద్ద సాయుధ సంఘర్షణగా తయారు కావడం అత్యంత అవాంఛనీయమనీ, దీని మూలముగా చైనా-ఇండియా సంబంధాలవిషయంలోనేకాక మొత్తం అంతర్జాతీయ పరిస్థితి విషయంలో కూడా అనేక దుష్ఫలితాలు కలుగుతాయనీ స్పష్టముగా తెలియచేసింది.

చైనాపై భారతదేశమే మొదట దురాక్రమణకు దిగిందనీ, కమ్యూనిజాన్ని వ్యతిరేకించడంతోసమే భారత ప్రభుత్వం ఇందుకు పూనుకొన్నదనీ అంటూ చైనా చెప్పిన కట్టుకథలను, చేసిన వింతప్రకటనలను రష్యా ప్రభుత్వం నమ్మ నిరాకరించింది. అదేరోజున రష్యాప్రభుత్వం చైనా-ఇండియా సరిహద్దు వివాదంపై సెప్టెంబరు 10వ తేదీ నాటి తమప్రకటన ప్రతిని చైనాప్రభుత్వానికి అందచేసింది.

రష్యా ప్రభుత్వాన్ని అపమార్గం పట్టించడానికి తమప్రయత్నాలు విఫలమయ్యాక చైనాప్రభుత్వం ఈ విషయంపయి బహిరంగ ప్రకటన చెయ్యకుండాచైనా ఉండవలసిందని రష్యాప్రభుత్వాన్ని కోరింది, సరిహద్దు వివాదాన్ని స్నేహపూర్వకంగా శాంతియుతంగా పరిష్కరించుకోడానికి, సరిహద్దులలో పరిస్థితి యథాతథంగా కొనసాగించడానికి భారత ప్రభుత్వానికి చైనా ప్రతిపాదనలు అటూ కొన్ని ప్రతిపాదనలు హడావిడిగా రూపొందించి భారత ప్రధాని శ్రీ నెహ్రూకు చైనాప్రభుత్వం ఒక లేఖ వ్రాసింది.

ఈలేఖ ప్రతిని మరింత హడావిడిగా రష్యా ప్రభుత్వానికి అందచేసింది. దాంతో చైనామోసం, కపటనాటకం మళ్ళీ మొదలైంది. అదేరోజు సాయంత్రము ఆలేఖను ప్రచురించి ఆ లేఖలో విదితమవుతున్న చైనా ప్రభుత్వ వైఖరినీ, పరిస్థితినీ గమనించవలసిందనీ చైనా-భారత సరిహద్దు వివాదంపయి తాము చెయ్యదలచిన ప్రకటనను జారీచెయ్యకుండా నిలిపి ఉంచవలసిందనీ రష్యాప్రభుత్వాన్ని కోరుతూ చైనా ఎంతో ప్రాధేయపడ్డది. కాని వారిప్రయత్నం ఫలించలేదు.

పీపుల్సు డైలీ పత్రికలో ఒక వ్యాసములో చైనా ఇలా వాపోయింది. తప్పొప్పులను గుర్తించకుండా రష్యా ప్రభుత్వం చైనా-ఇండియా సరిహద్దు వివాదం విషయమై తమవిచారం ప్రకటించింది. రష్యా ఈ విషయంలో పయికి ఛాయామాత్రంగా తటస్థంగా ఉన్నట్లు కన్పించినప్పటికీ వాస్తవానికి ఇండియాకు మద్దతు ఇచ్చి చైనాను నిరసించినట్లే అయ్యింది.

రష్యా ప్రభుత్వం వెనకాముందూ ఏమీ ఆలోచించకుండా తమకు పూర్తి మద్దతు ఇస్తుందని చైనా భావించింది. "భారతదేశం కమ్యూనిజాన్ని వ్యతిరేకిస్తున్నదని చెప్పాం కనుక ఇక మనకే మద్దతు లభిస్తుంది"అని చైనా విశ్వసించింది. చైనాను రష్యాప్రభుత్వం నిరసించడం వారికి పెద్ద దెబ్బ అయ్యింది.

అటుతరువాత రష్యా బహిరంగ ప్రకటన చెయ్యకుండా నివారించడానికి బ్రహ్మ ప్రయత్నం చేశారు. కాని తమ కపట నాటకంలో పాత్రధారులు కావడానికి రష్యా నాయకులు పూర్తిగా నిరాకరిస్తున్నారన్న విషయం వారికి తెలిసివచ్చింది.

—....

శ్రీమతి విజయలక్ష్మి పండిత్ ఆఫ్రికా దేశాల పర్యటన

న్యూయార్కు, నవం 19

సమితి జనరల్ అసెంబ్లీ భారత ప్రతినిధి వర్గనాయకురాలు శ్రీమతి విజయలక్ష్మిపండిత్ భారతదేశానికి తిరిగి వచ్చేముందు పెక్కు ఆఫ్రికా దేశాల సుహృద్భావ పూర్వకంగా పర్యటించనున్నారు.

డిసెంబరు మొదటి వారంలో శ్రీమతి పండిత్ న్యూయార్కునుండి బయలుదేరుతారు. లండన్‌లో ఐదు రోజులు గడిపిన తర్వాత ఆఫ్రికా ఖండంలోని సెనగల్, మాలి, లైబీరియా, ఐవరీకోస్టు, సెరారీలోనే గినియాల పక్షంరోజుల పాటు పర్యటించి స్వదేశానికి చేరుకుంటారు.

రోదసీ ప్రయాణ సమస్యలు

వ్లాడిమిల్ మియాసిష్‌చేవ్

[సోవియట్ విమాన డిజైనర్ జనరల్]

భూమి నుండి రోదసీలోకి పోవడానికి, రాకెట్లు, రాకెట్ విమానాలు, బూస్టర్ రాకెట్లు ఉపయోగించవలసిఉంటుంది.

రోదసిని గురించి తెలుసుకోవడంలో ముఖ్యంగా సోవియట్ యూనియన్ సాధించిన విజయాలు, హైపెర్‌సోనిక్ విమాన చలన శాస్త్రంలో సాధించిన అభివృద్ధి, రోదసిలోకి మన మామూలు విమాన ప్రయాణీకులలాగనే ప్రయాణీకులను తీసుకొని వెళ్ళడం త్వరలోనే సాధ్యమౌతుందని అనిపిస్తున్నాయి.

అనేక దేశాలలోని శాస్త్రజ్ఞులు విమాన డిజైనర్లు, మనిషిచే నడుపబడే రోదసీనౌకను రూపొందించడంలో వచ్చే ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా పైనుండే వాతావరణంలో ఎటుపడితే అటు తిరిగి ప్రయాణించగల్గి ఎప్పుడు కావాలంటే అప్పుడు భూమిమీదికి దిగగల రోదసీ నౌకను రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు.

అటువంటి రోదసీనౌకలోవుండే చోదకులను, ప్రయాణీకులను, 1000 కిలోమీటర్ల ఎత్తున ఎదుర్కొనే మొదటి సమస్య వేడిమి. అక్కడ నౌక 800 నుండి 1000 డిగ్రీల వరకు, కొన్ని ప్రదేశాలలో 2 వేల డిగ్రీల వరకూ కూడ వేడెక్కిపోవచ్చు. ఈ విషయంలో సోవియట్ శాస్త్రజ్ఞులు, విమాన డిజైనర్లు, రోదసీ నౌకా చోదకులు సాధించిన అద్భుత విజయాలు జగద్విదితమే.

విమాన చలనశాస్త్రం

నౌక భూమి నుంచి బయలుదేరడంలోను, భూమిమీదికి దిగడంలోను, ప్రయాణంలో ఎటుపడితే అటు తిప్పుకోడానికి వీలుగా వుండేటట్లు చేసుకోవడంలోను, విమాన చలనశాస్త్రం ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. హైపెర్‌సోనిక్ విమానాలను రూపొందించే శిల్పులు మొదట్లో కొన్ని అపరిష్కృతమైవున్న విమాన చలనశాస్త్ర సమస్యలను అలక్ష్యంచేసి వుండవచ్చు. తమ నమూనాలను అనురూప, రేఖాగణితముల ఆధారంగా రూపొందించివుండవచ్చు.

కాని రోదసీలో ప్రయాణించి తిరిగి భూమి యొక్క వాతావరణంలోకి దిగే నౌకలను గురించిన హైపెర్‌సోనిక్ చలన శాస్త్రంలో జరిగిన పరిశోధనలు. ఆ నౌకల వేగాన్ని ఎలా కంట్రోలుచేయాలో తత్ఫలితంగా నౌక భూమి మీదికి దిగేటప్పుడు దాని పై భాగం వేడిమికి గురికాకుండా ఎలా కాపాడుకోవాలో తెల్పుతున్నాయి.

హైపెర్‌సానిక్ ఆకారం

చాలా రోదసీనౌకల స్వరూపాలు, వివిధ హైపెర్‌సానిక్ ఆకారాలనుబట్టి, వాతావరణపు ఒత్తిడినిబట్టి. ఎత్తుకు ఎగిరే నిష్పత్తినిబట్టి రూపొందించబడతాయి. పైన చెప్పిన సమస్యల పరిష్కారానికి ఇవన్నీ అవసరం.

కొందరు విదేశీ పరిశోధకులు ఈ సమస్యను మరో విధంగా పరిష్కరించడానికి ఆలోచిస్తున్నారు. అది ఎలాగంటే, నౌక తిరిగి భూమి మీదికి దిగేటప్పుడు అయస్కాంత వాయు చలనసూత్రాలను (మెగ్నెటోగేసోడైనమిక్సు) ఉపయోగించడం. అంటే ఘనముగావుండేనౌక యొక్క ఉపరిభాగాన్ని అయస్కాంత మండలముగా మార్చాలని వారి ఆలోచన.

అటువంటి నిర్మాణాలు 2 వేల డిగ్రీల వేడిమికి తట్టుకోగలిగి వుండాలి. అన్నిటికంటె ముఖ్యమైనది నౌక యొక్క బరువు ఎంత తక్కువగావుంటే అంత మంచిది.

ప్రధాన సూత్రాలు

రోదసీనౌకలను రూపొందించడంలో ప్రధాన సమస్య, అవి వేడిమికి తట్టుకోగలిగి, ఎంత తేలికగా వుండడానికి వీలైతే అంత తేలికగా వుండాలి. ఆ నిర్మాణాలను వేడివి, చల్లనివి అని రెండు రకాలుగా విభజించవచ్చు.

వేడి నిర్మాణాలంటే, వాటిని వేడిచేసినప్పుడు మనకు కావలసినంతసేపు ఆ అధిక ఉష్ణోగ్రతలో పనిచేసేవి. అలా ఉత్పన్నం చేయబడిన వేడిమిలో కొంత భాగం దాని ఇన్సులేషనుచే రేడియేట్ చేయబడుతుంది. మిగిలిన వేడిమి దానిచే పీల్చుకోబడుతుంది. ఇలాంటి నిర్మాణాల నమూనాలు తయారుచేయబడ్డాయి.

చల్లని నిర్మాణాలంటే, ఎక్కువసేపు రోదసీలోవుండే నౌకలను చల్లబర్చే సాధనాలు కలిగినవి. నౌకలను నిర్మించే లోహాలను, వాటి ఆక్సైడులను లేక గ్రాఫైటులను నీటితోగాని, వాయువులతోగాని, ఇతర ద్రవాలతోకాని చల్లబరుస్తారు. రసాయన శాస్త్రజ్ఞులు అలాంటి పింగాణీపూతను కనిపెట్టారు కూడ.

వేడిమిని నిరోధించగల్గిన నిర్మాణాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం చాలా కష్టం. అయినప్పటికీ, నౌక బరువును తగ్గించడంలో సాధించే అభివృద్ధి ఆశాజనకంగా కనిపిస్తోంది.

నవచైనా వింతలు:

చైనాలో మేధావి వర్గాలచే కాయకష్టం

గుమాస్తాలచే సేద్యపుపనులు

గుమాస్తాలచేత, నిర్వాహక సిబ్బందిచేత, చిన్న పదవులలోవున్న పార్టీ కార్యకర్తలచేత కాయకష్టం కూడా చేయించేందుకు చైనా యిటీవల ఒక ఉద్యమాన్ని ప్రారంభించింది. పార్టీ కార్యకర్తలూ, యువ మేధావులూ, కమ్యూన్ల సభ్యులూ కాయకష్టాన్ని అగౌరవంగా భావిస్తున్నారని పార్టీ నాయకులు వారిని విమర్శిస్తున్నారు.

ఈ మధ్య చైనా ప్రభుత్వం వ్యవసాయోత్పత్తి పెంపుదల కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యమివ్వడంతో, అవసరాలనుమించి, నగరవాసులను పల్లెపట్టులకు పంపుతున్నారు. నగర ప్రాంతాలలో మిగులుగావున్న కార్మికులను యిదివరకే గ్రామ సీమలకు తరలించారు.

రంజన్ రే

ఇందుకు అనేక మంది ముఖ్యంగా యువతరంవారు నిరసన తెలిపారు. పై అధికారులకు ఫిర్యాదులు చేశారు. కొంత మంది దీనిని ప్రతిఘటించారు కూడాను. దురదృష్టవశాత్తు, నగర జీవనానికి అంవాటుపడిన కార్మికులు పంటచేలలో పనిచేయడానికి సుముఖముగా లేరు.

పీపుల్స్ డెయిలీ పత్రిక 1963 జూన్ 2వ తేదీన ఒక సంపాదకీయం వ్రాస్తూ, పార్టీ నాయకులు సామాన్య ప్రజలలో కలిసిమెలిసి తిరగడానికి యిష్టపడడంలేదనీ, ఉమ్మడి కాయకష్టంలో పాలుపంచుకోవడం లేదనీ, తత్ఫలితంగా, వారు ప్రజలకు దూరమై పోతున్నారనీ" విమర్శించింది.

కాయకష్టం నీచమనే ధోరణిని పోగొట్టేందుకు చైనా ప్రచారయంత్రాంగం కాయకష్టం చాలా ఉత్తమమైనదని నిర్విరామంగా బోధిస్తోంది. పార్టీ కార్యకర్తలు శారీరక శ్రమచేసి వస్తూత్పత్తి కృషిలో పాల్గొనడం విప్లవాత్మకమైన ప్రాముఖ్యంగల విషయమని పీపుల్స్ డెయిలీ సంపాదకీయం ఉద్ఘాటించింది. పార్టీ కార్యకర్తలు కాయకష్టం చేస్తే, సామాన్య ప్రజలుకూడా యినుమడించిన ఉత్సాహంతో మరింత శ్రమపడిపనిచేస్తారని వారికి హితవుచెప్పింది. కాయకష్టం చేయడం మర్యాదాహీనమైన పనికాదనీ, పైపెచ్చు వారిలో సోమరితనాన్ని పోగొట్టుతుందనీ ఆ పత్రిక ఉవాచ.

వ్యవసాయపు పనులలో పాల్గొనేందుకు యువ మేధావులు కనబడుస్తున్న వ్యతిరేకత ఏదో స్థానికమైనదికాదు. ఆ వ్యతిరేకత సర్వే సర్వత్రా కనబడుతోంది. కాయకష్టమంటే పరిణామైన అవగాహన లేకపోవడమే యీ వ్యతిరేకతకు ప్రబల కారణమనీ, దీనిని పోగొట్టేందుకు తగు ప్రచారం సాగించాలనీ పెకింగు డెయిలీ పత్రిక జూన్ 11 నాటి సంచికలో వ్రాసింది.

నగర వాసులను గ్రామసీమలకు మళ్ళించడం చైనా పాలక వ్యవస్థకు గడ్డు సమస్యగానే పరిణమించింది. చైనాలో విప్లవం వచ్చి 14 సంవత్సరాలైనా, కమ్యూనిస్టు వ్యవస్థ పాలన సాగిస్తున్నా, హోదా, ప్రతిపత్తి, స్థాయి-యీ మొదలైన పాతభావాలు చైనీయులలో పోలేదు. తాము కాయకష్టం చేయవలసిన వారము కామనీ, అందుకు వేరే ఒక వర్గం వుందనీ యీనాటికీ చాలా మంది చైనీయులు అనుకుంటున్నారు.

కార్మికుల మధ్య సమభావాన్ని పెంపొందించాలన్న "విప్లవాత్మకమైన వాంఛ వాంఛగానే వుండిపోయిందికాని యీరోజేలేదు. ఈ విషయంలో చైనా ప్రభుత్వం ఏదైనా కృషిచేస్తే, అది విఫలమైందనేచెప్పాలి.

విదేశాలలోని చైనీయులకు చైనాలోని వారి బంధువులు వ్రాసే ఉత్తరాలను ప్రభుత్వ పీపుల్స్ బ్యాంకు పరిశీలిస్తుంది. పూచేనుంచి వెలువడే ఒక పత్రిక యీ విషయాన్ని ఇటీవల వెల్లడించింది.

ఇందుకుగాను యీ బ్యాంకు పత్రి లేఖనంలో విస్తృతానుభవంగల అయిదుగురు వ్రాయసగాండ్రను నియమించింది. వీరు చైనీయులు విదేశాలలోని తమ బంధువులకు వ్రాసే ఉత్తరాలను చదివి, అభ్యంతరకరమైన విషయాలుంటే ఆ ఉత్తరాలను చించివేసి, చైనా భూలోక స్వర్గమేఅంటూ తిరిగి ఉత్తరాలువ్రాసి, వాటిని చిరునామాదార్లకు పంపుతోంది.

ఈ వ్రాయసగాండ్ర ప్రయోజనార్థం, "పత్రలేఖనంలో వివిధ రీతులూ విభిన్న శైలులూ" తెలిపే ఒక కరదీపిక కూడా ప్రచురించబడింది.

పోస్టల్ మ్యూజియం

ప్రపంచ రాజధానీ నగరాలలో పోస్టల్ మ్యూజియమ్ లున్నవి బహుతక్కువ. వాటిలో ప్రాగ్ ఒకటి. చెకోస్లొవాక్ రిపబ్లిక్. అవతరించిన 1918 లో యిదికూడా అనేక సంస్థలతో బాటు నెలకొల్పబడింది. కాని కొంతకాలం గడిచాక, అంటే వస్తుసామగ్రి చేకూర్చుకున్న తరవాత అధికారయుతంగా దీనికి ప్రారంభోత్సవం జరిగింది.

ఆరోజుల్లో యిది ఏమంత పెద్దది కాదు. వస్తువులు కూడా తక్కువే. సహజంగానే అదిపూర్వపు ఆస్ట్రియన్ పరిపాలనక్రింద నుండిన చెక్ ప్రాంతాలలో తపాలా సర్వీసుల చరిత్రకు ప్రాధాన్యమిచ్చింది. దేశీయ తపాలా బిళ్ళలూ, అంతర్జాతీయ సంబంధాలు ఏర్పడినపిమ్మట విదేశాల తపాలా బిళ్ళలూ అందులో వుంచబడ్డాయి, పోస్టాఫీసు వస్తుసామగ్రి, తపాలాబిళ్ళ బొమ్మలూ, తపాలా మార్గాలమ్యాపులు మొదలైనవి కూడా అందులో వుండేవి.

తపాలాబిళ్లల సేకరణా, పరిశీలనా ఎక్కువకావడంతో యీమ్యూజియంపట్ల ఎక్కువ మంది ఆసక్తిని చూపడం మొదలైంది. చార్లెస్ విశ్వవిద్యాలయంలో ఒక చిన్న యింట్లో వుండిన యీ మ్యూజియంను ప్రాగ్‌లోని స్మిచోవు ప్రాంతానికి ఒక పెద్ద యింట్లోకి మార్చేరు. ఇటీవలి వరకూ అది అక్కడే వుండేది.

అక్కడ ఆయిదు గదులలో వుండేదీ మ్యూజియమ్. పోస్టల్ కమ్యూనికేషన్ల చరిత్రను తెలియజేసే పాత ఉత్తరాలు, స్టాంపులు, స్టాంపులను కొట్టేతపాలా ముద్రలు, ఒక చిన్న తపాలాబండి, స్లెడ్జి.ఉత్తరాలబట్వాడా పైప్ లేటబుల్సు, అనేక స్టాంపులు, మౌలిక చిత్రాలు, చెకోస్లొవాక్ స్టాంపుల డ్రాయింగులు, బ్లాకులు, ప్రూఫులు మొదలైనవందులో ప్రదర్శించబడి వున్నాయి.

యుద్ధానంతరం యీ మ్యూజియం బాగా పెద్దదికావడం, దానిపట్లఆసక్తి పెరగడం జరిగింది. అందులోని ప్రదర్శిత వస్తువుల సంఖ్య కూడా బాగా ఎక్కువైంది. కాబట్టి స్థలం చాలిందికాదు. అందుకని ప్రత్యేకమైన స్టాంపులూ, రిఫరెన్స్ గ్రంథాలూ అక్కడేవుంచి గతఏడాది, మిగిలిన వస్తువులను ప్రోడెక్ భవనానికి మార్చేరు. ఇది చాల అందమైన భవంతి.

డా॥ జోసెఫ్ ద్వోరక్

ఈ భవనం ప్రాగ్‌కు 60 మైళ్ళ దూరానవున్నప్పటికీ జనం ఎక్కువగానే వెళ్ళుతున్నారు. వచ్చే ఏడాది మ్యూజియం సామగ్రి అంతా యిక్కడికి తరలించబడుతుంది.

వస్తువులు చక్కగా అమర్చబడతాయి. అంతేకాదు, ప్రపంచ తపాలా సౌకర్యాల చరిత్రతో బాటు దేశీయ తపాలా చరిత్రను తెలియజేసే విధముగా అవి అమర్చబడతాయి: వ్రాతపుట్టుక అభివృద్ధి; ప్రాచీన ఈజిప్టు, గ్రీస్, రోమ్‌లలో ఉత్తరాల బట్వాడా పద్ధతులు, ఇన్కా సామ్రాజ్యంలో "పోస్టల్ పద్ధతి" ఆఫ్రికన్ దేశాలలో తపాలా పద్ధతులు మొదలైన వాంశాలను తెలిపే వస్తువులుంటాయి. స్టాంపులతోనవో కొన్ని వేల వస్తువులుంటాయిందుయి.

ఈమ్యూజియంలో అపురూప వస్తువులేమైనావున్నాయా? అవును ఉన్నాయి. ఉదాహరణకు మధ్య యూరప్‌లో బండిదారులూ, మధ్య మధ్య అది నిలబడే స్థలాలను చూపే 18వ శతాబ్దానాటి మ్యాపు ఒకటి వుంది. అతి పురాతనమైన మ్యాపులలో ఇదొకటి. "చెకోస్లొవాక్ పోస్టు" అని అక్షరాలు తిరగబడి ముద్రించబడిన ఒక ఆస్ట్రియన్ స్టాంపు వుంది. ఈవిధంగా ఆరు స్టాంపులమీదమాత్రమే ముద్రించబడినట్టు తెలుస్తూంది. ఈ తపాలాబిళ్ళ విలువ 60,000 క్రౌన్లని అంచనా వేయబడింది.

(శ్రీ [illegible] తరువాయి)

ఈభవనాలకు ఉత్తరముగా హేమవతి, తారామతి భవనాలున్నాయి. వీరిద్దరును మహ్మద్ కులీ కుతుబ్‌షా కుమారుడైన అబ్దుల్లా కులీకుతుబ్‌షా భార్యలని ప్రసిద్ధి ఈఅంతఃపుర మందిరాలలోని కుడ్యశిల్పం వర్ణనాతీతము! అందమైన చిన్నచిన్న గుడులతో, రంగురంగులతో అలంకార యుతంగా కనుపిస్తాయి.

ఈ గోలకొండ చరిత్ర 7 శతాబ్దాల నాటిది. పూర్వం గొల్లలు ఈ కొండమీద గొర్రెలు మేపుతుండేవారట. అందువల్ల ఈకొండకు "గొల్లకొండ"అని పేరు వచ్చిదిఅని ఇప్పటి వారు చెబుతుంటారు. తరువాత 11వ శతాబ్దములో కాకతీయ చక్రవర్తుల స్వాధీనంలో ఇది చిన్న మట్టికోటగా వెలసింది. క్రీ. శ. 1322 లో పిచ్చి తుగ్లక్ కాకతీయ సామ్రాజ్యపు చివరి రాజైన ప్రతాపచక్రవర్తిని జయించి ఆ రాజ్యాన్ని తనరాజ్యంలో కలుపుకున్నాడు. తుగ్లక్ పాలనలో దక్కన్‌లో తిరుగుబాట్లు చెలరేగి అల్లావుద్దీన్ బహమనీషా స్వతంత్రించాడు వారివంశీయులు దక్కన్‌ను క్రీ. శ. 1526 వరకు పరిపాలించాడు. అయినను క్రీ.శ. 1490 తర్వాత బహమనీ రాజ్యం చిలికలై బీజాపూర్, బీదర్, అహమదునగర్, బెరారు, గోలకొండ అను ఆయిదు భాగాలుగా రూపొందినవి. అందులో గోలకొండ ఒకటి.

కుతుబ్‌షాహీల పరిపాలన

గోలకొండ రాజ్యస్థాపకుడు కులీకుతుబ్‌షా క్రీ. శ. (1512-1543) మొదట బహమనీసుల్తానులచేత తెలంగాణాకు సుబేదారుగ నియమింపబడి, బహమనీరాజ్యం క్షీణస్థితిలో నున్నపుడు స్వతంత్రించి, గోలకొండను రాజధానిగా చేసుకొని తనరాజ్యాన్ని విస్తరింపజేశాడు. కులీకుతుబ్‌షా తన రెండవ కొడుకైన జంషీద్‌చేత హత్య చేయబడ్డాడు. కాని, జంషీద్ కూడా ఎక్కువకాలం రాజ్యభోగాన్ని అనుభవించలేదు. అతని తరువాత 1550లో చిన్నతమ్ముడైన ఇబ్రహీం కాలమున ఈ కోట బాగా విస్తరించింది. ఇతడు కొన్నాళ్లు అన్నకు భయపడి విజయనగరంలో తలదాచుకున్నాడు. ఇబ్రహీం రాయి, సున్నముతో కోటను పునర్నిర్మాణంచేసి, శత్రుదుర్గేశ్యము గావించి, కోటలో చాలా భవనాలు కట్టించారు. ఇతని తర్వాత 1580 లో మహమద్ కులీకుతుబ్‌షా సింహాసన మధిష్ఠించాడు. రాయలసీమ, ఉత్తర సర్కారుప్రాంతాలు ఈతని కాలాన్నే గోలకొండరాజ్యాన కలిశాయి. ఇతడే భాగ్యమతిని పెళ్ళాడి, తన అమర ప్రేమను రుజువుపరిచి భాగ్యనగరాన్ని నిర్మించాడు. ఈతని తర్వాత ఇతని సమీప బంధువైన హయత్ బక్షీ బేగమ్‌ను వివాహం చేసుకున్న మేనల్లుడు సుల్తాన్ మహ్మద్ 1612 లో రాజయ్యాడు. నిజంగా మక్కామసీదు నిర్మాణానికి పూనుకున్న వాడితడే! ఇతని అకాల మరణంవలన అది పూర్తిగావుండకపోయింది. ఇతని తర్వాత కుమారుడైన అబ్దుల్లా కుతుబ్‌షా 1626 లో రాజ్యానికివచ్చి 46 సంవత్సరాలు ఏకచ్ఛత్రాధిపతిగా పాలించాడు. ఈతని కాలములోనే గోలకొండ బాగా కీర్తినార్జించింది. ఇతని వద్ద అమూల్యమైన వజ్రవైఢూర్యాలు, మణులు,రత్నాలు ఉండేవని "తేవ్‌నాట్" "టావర్నర్" మొదలైన విదేశీయాత్రికులు వర్ణించారు. ఈతని ఆధ్వర్యంలో కొన్ని వజ్రపు గనులుండేవని ప్రతీతి! అందుకే కాబోలు భారతదేశం "రత్నగర్భ" యని ప్రపంచమంతటా చాటిన దినగరము. ఔరంగజేబు (ఆలంగీర్) కుట్ర

అబ్దుల్లా కుతుబ్‌షా పరిపాలన సాగిస్తున్నరోజుల్లో ఔరంగజేబు దక్కనులో మొగలాయీ సామ్రాజ్యానికి సుబేదారుగా నియమింపబడ్డాడు. అప్పటికి స్వతంత్ర రాజ్యాలుగా మిగిలిన బీజాపూర్, గోలకొండ రాజ్యాలను చూచి సహింపలేకపోయాడు హిందూ మత ద్వేషి ఔరంగజేబు! గోలకొండ నవాబులు హిందూమత సహిష్ణుత అతనికి నచ్చలేదు. ఔరంగజేబు సున్నీమతస్థుడు. గోలకొండ నవాబులు షియా తెగకు చెందినవారు. నిజానికి ఔరంగజేబుబతటి రాజనీతిజ్ఞుడు, నిరాడంబరజీవి మొగలు వంశములోనే లేడని చెప్పవచ్చును. కాని, అతని పరమతద్వేషమే అతన్ని అధఃపాతాళలోకానికి అణచివేసినది. బీజాపూర్, గోలకొండ సంపదలను అనుభవించి తీరాలనుకున్నాడు! ఔరంగజేబు! అదే సమయానికి అబ్దుల్లా కుతుబ్‌షా మంత్రియగు మీర్ జుమ్‌లా రాజుతో విరోధపడి ఔరంగజేబును శరణు చేరాడు.

ఈ విరోధానికి చాల కారణాలు చెబుతారు. మీరుజుంలాకు రాజమాతయైన హయ్యాత్ బక్షీ బేగమ్‌తో రహస్య సంబంధాలుండేవని అదితెలిసి, రాజు బంధించడానికి ప్రయత్నము చేయగా మీరుజుంలా పారిపోగా అతని కుమారుని కుతుబ్‌షా బంధించారు. అందులకతడు కొడుకును చెఱనుండి తప్పించమని ఔరంగజేబును శరణుగోరాడని కొందరు చరిత్రకారుల అభిప్రాయము

[ఇంకా వుంది]

గృహిణికి ఆనందం
శాలవసినంత తీరిక
గృహంచూస్తే దర్జా, కంటికింపైన
పొందు. తర్వాత చూచుకుని
గర్విస్తుంది...
తన పట్లు కూడాను
డెట్‌తో ఆమె ఉతికిన
బట్టల సందర్భంలో
కూడా గర్వమే.
డెట్ బట్టలను ఉతుకుటయే
గాక...అది వాటిని మెరయు
దుంటున్నట్లు కుట్రపడుస్తుంది.
పవనగరీకంగా వుండండి...
సగర్వంగా ఉతుకగలిగించేది
డెట్-సింథెటిక్ డిటర్జెంట్!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి
shilpi sam 1 tel



హైదరాబాద్-ఎ

గురువారం నవంబరు 21

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి 8లే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఈ మాసపు పాట: మల్లాది అన్నపూర్ణ, 7-20 సంగీత శిక్షణ (హిందీ). 7-30 లలిత సంగీతం: ఎన్. త్రిపుర సుందరి, 7-45 లాల్గుడి జి. జయరామన్, జి శ్రీమతి: వయోలిన్, 8-00 అం-వా, 8-15 విజయవాడవలె, 8-30 విజయవాడ వలె, 9.00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి 8లే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30 సీహో 8క: వాద్యచిత్రం నిలయవిద్వాంసులు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు లివలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు లివలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 చమాల్ పహల్, 7-00తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 హైద్రాబాద్ లివలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద రాస్‌నుండి 8లే), 8-30 ఢిల్లీ నుండి 8లే, 8-40 విరామ సంగీతము, 8-45 అబ్దుల్ కరీంఖాన్, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి8లే, 10-10 బేగం అఖ్తార్: తుమ్రీ, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు (హైదరాబాదు మాత్రమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎవలె, 7-45 ప్రసారసమాప్తి.

60-12 మీ [4990 కిలోసై]

8-00 హైదరాబాదు ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాదు ఎవలె, 12-10 వీణా యుగళం: నిలయ విద్వాంసులు, 12-30 హైద్రాబాదు ఎవలె, 1-00 వీణా యుగళం: నిలయ విద్వాంసులు, 1-30 హైదరాబాదు ఎవలె, 2-00 కదంబం టి.ఎన్. రాజ రత్నంపిళ్ళై: నాదస్వరం జి.ఎన్. బాల సుబ్రహ్మణ్యం మన్నార్‌గుడి సావిత్రి అమ్మాళ్: గోటువాద్యం, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎవలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మన కర్తవ్యం (ప్రసంగం) ఎస్. శ్రీదేవి, 7-40 విరామ సంగీతం, 7-45 హైదరాబాదు ఎవలె, 8-45 లలిత సంగీతం, 8-55 హైద్రాబాదు ఎవలె, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామ సంగీతము, 9-30 హైదరాబాదు ఎవలె. 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము, 7-30 ఎస్. రాజు, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 సుందరపల్లి సూర్య నారాయణమూర్తి: క్లారినెట్, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 భారతదేశం: తైనాభూతం, 12-20 గానసుధ, 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి 8లే), 1-00 సుందరవల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్, 1-30 ఫిల్మ్ సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుండి 8లే). 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి8లే), 8-30 ఢిల్లీనుండి 8లే. 8-40 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15, ఆంగ్లంలో 9-25 లలిత సంగీతం, 9-30 ఢిల్లీనుండి 8లే, 10-00 సంగీత రూపకముల నుండి పాటలు, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

ప్రతీకారవాంఛతో పాకిస్తాన్ ప్రభుత్వ చర్యలు

భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, నవం 19

భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఈనెల 15వ తేదీన ఒక ప్రకటనలో ఇలా వివరించారు.

పాకిస్తాన్‌లోని భారత హైకమీషనరు కార్యాలయానికి చెందిన ముగ్గురు ఉద్యోగులను 48 గంటలలోగా పాకిస్తాన్ విడిచిపోవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం ఆదేశించిందని కరాచీలోని భారత హైకమీషనరు కార్యాలయం నుంచి భారత ప్రభుత్వానికి సమాచారం అందింది. ఇంతకుపూర్వం న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనరు కార్యాలయానికి చెందిన ముగ్గురు ఉద్యోగులు భారతదేశంలో గూఢచారి చర్యలు జరపడం, ఫలితంగా బి. కె. భట్టాచార్యను పట్టుకొని ఖైదుచెయ్యడం జరిగింది. కేవలం భారత ప్రభుత్వంపై ప్రతీకారం తీసుకోవడానికే ఇప్పుడు పాకిస్తాన్ ఇందుకు సిద్ధపడిందని సువిదితం అవుతోంది. పాకిస్తాన్ ప్రభుత్వం భారత హైకమీషనరు కార్యాలయంలో రెండవ కార్యదర్శి శ్రీ అయ్యంగార్‌నూ మరో ఇద్దరు జూనియరు ఉద్యోగులను పాకిస్తాన్ విడిచిపొమ్మని ఆదేశించింది.

మూడు నెలలక్రితం న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనరు కార్యాలయానికి చెందిన ముగ్గురు ఉద్యోగులు, పాకిస్తాన్ వైమానిక సలహాదారు కలిసి భారత వైమానికదళం తాలూకు ఒక ఆఫీసరుతో లాలూచీ యై భారతదేశంలో గూఢచారి చర్యలు జరపడం, భారత ప్రభుత్వం వారిపై చర్య తీసుకోవడం జరిగిన అనంతరం పాకిస్తాన్ ప్రభుత్వం కేవలం అందుకు ప్రతీకారంగా కరాచీలోని భారత హైకమీషనర్ కార్యాలయానికి చెందిన గ్రూప్ కెప్టెన్ పౌవర్‌నూ, మరో ముగ్గురు ఉద్యోగులను పాకిస్తాన్ నుంచి వెడలిపోవలసిందికా ఆజ్ఞాపించింది.

భారతదేశంలో విద్రోహచర్యలకు పాల్పడినందుకు సరిగ్గా ఎంత మంది, ఏయే హోదాలకు చెందిన పాకిస్తాన్ ఉద్యోగులపై భారత ప్రభుత్వం చర్యతీసుకున్నదో సరిగ్గా అంతమంది, సరిగ్గా ఆయా హోదాలకు చెందిన భారత ప్రభుత్వ ఉద్యోగులను పాకిస్తాన్ విడిచిపొమ్మని పాకిస్తాన్ ప్రభుత్వం కోరడాన్నిబట్టి చూస్తే పాకిస్తాన్ కేవలం ప్రతీకారంకోసం ఇలా చేస్తున్నదని స్పష్టంఅవుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో దుక్క ఇనుము కర్మాగారం

స్థాపనకు అవకాశం కలదని ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాద్, నవం 19

ఆంధ్రప్రదేశ్ నందు "లోసాప్టు ఫర్నెస్ పద్ధతి"లో దుక్క ఇనుము కర్మాగార స్థాపనకు అవకాశమున్నదని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ సాంకేతిక నిపుణులతో సంప్రదిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి నేడు శాసన సభలో తెలిపారు.

ఈ కర్మాగార స్థాపనకై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ సిఫారసులు గూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందినవి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ఈ కర్మాగార స్థాపనకై లైసెన్సుకు అప్లయ్ చేసింది.

కాట్మండుకు రష్యన్ రోడసీయాత్రికుల ప్రయాణం

కలకత్తా, నవం 19

రష్యన్ రోడసీయాత్రికులు వాలెంటినా తెరష్కోవా, మేజర్ ఆండ్రియస్ నికోలయేవ్, కల్నల్ వాలెరి బైకోవిస్కీ నేడు నేపాల్ రాజు మహేంద్ర విమానంలో కాట్మండు వెళ్ళారు. వీరు నేపాల్ ను రెండు రోజులపాటు దర్శించి తిరిగి కలకత్తాకు నవంబరు 21న వస్తారు.

శ్రీమతి నండూరి లక్ష్మీనరసమ్మ కాలధర్మం

హైద్రాబాద్, నవం 19

"ఎంకిపాటలు" రచించిన ప్రముఖ కవి కీ॥శే॥ నండూరి సుబ్బారావుగారి సతీమణి శ్రీమతి నండూరి లక్ష్మీనరసమ్మగారు మొన్న మధ్యాహ్నం ఒంటి గంటకు చిక్కడపల్లిలోని తమ అల్లుని గృహంలో స్వర్గస్తులైనారు. వీరి వయస్సు 65 సంవత్సరాలు.

దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి రాజీనామా

ప్రెటోరియా, నవం 19

దక్షిణాఫ్రికా విదేశ వ్యవహారాల మంత్రి ఎరిక్ లో తాము రాజీనామా ఇవ్వదలుస్తున్నట్లు ప్రకటించారు.

నేత్ర దానానికి సంబంధించిన బిల్లు

హైద్రాబాద్, నవంబరు 19

చనిపోయినవారి కండ్లను సేకరించి ఇతరులకు ఉపయోగించేందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖల మంత్రి శ్రీ వై. శివరామ ప్రసాద్ నిన్న రాష్ట్ర శాసన సభలో ప్రతిపాదించారు.

కైరాన్‌పై ఆరోపణల విచారణ

నేటినుండి ప్రారంభం

న్యూఢిల్లీ, నవం 19

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్‌పై ఆరోపణలను గురించి రహస్య విచారణ జరుపడానికి నియమింపబడిన శ్రీ [illegible] దాస్ ప్రభుత్వంనుండి [illegible] పుచ్చుకోకుండానే తన బాధ్యతల్ని నిర్వహించదలిచినట్లు తెలుస్తున్నది.

శ్రీ దాస్ నేడు ఢిల్లీ వస్తారు. బుధవారంనుండి విచారణ ప్రారంభిస్తారు. అవసరాన్నిబట్టి చండీగఢ్ వెళ్ళి వస్తుంటారు.

కైరాన్ కేసువివరాలన్నీ శ్రీదాస్‌కు అందజేయబడ్డాయి. ప్రాథమిక విచారణయోదంతంపై బ్రిటిష్ న్యాయ విచారణకు చెందిన లార్డుడేనింగ్ నివేదిక ప్రతికూడా శ్రీ దాస్‌కుఇచ్చారు.

ప్రతిరోజు 2 ఆటలు:
ఉ॥ 10-30 మరియు 2-15 గం

బికారి రాముడు

తా: కాంతారావు, సి. నాగభూషణం, సి. ఎస్. ఆర్, జి. వరలక్ష్మి, రాజసులోచన, మీనాకుమారి.

రాహత్ మహల్
ముషీరాబాద్, హైద్రాబాద్.

16 వ వారం
శ్రావ్యమైన పాటలు
కడుపుబ్బ నవ్వించు హాస్యం
రావల్ ఫిల్మ్స్:
దిల్ హీతో హై
★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సచితాఛటర్జీ.
జమ్‌ఖుద్ - హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
గుల్జార్ బౌరంగాబాద్. లిబర్టీ నాందేడ్
-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

34 వ..... వారం.....
రీగల్ 6, మరియు 9-45
లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి:
లవకుశ
—చక్రియా విడుదల.

నేటి రాత్రి

రాజాధిరాజు కథ
సాగర్ హైద్రాబాద్ 3-00,6-30, 9-30
ప్యారడైజ్ సికింద్రాబాద్ 6-30, 9-30
శ్రీనివాస వరంగల్
ప్రభాత్ నిజామాబాద్
టి. వి. విడుదల.

రాజ్యం పిక్చర్స్...
నర్తనశాల
మహాభారతంలోని విరాటపర్వం
అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30

6 వ సంయుక్త వారం
విఠల్ ప్రొడక్షన్స్:
గురువును మించిన శిష్యుడు
నిర్మాత మరియు దర్శకుడు: టి. విఠలాచార్య.
తా: కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రాజశ్రీ.
అశోక్ - హైద్రాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
2 వ వారం లక్ష్మి - వరంగల్. —పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారం
ఫిల్మ్స్ అండ్ టెలివిజన్ (62)
* ఉస్తాదోంకే ఉస్తాద *
తా॥ అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, షకీల, జానీవాకర్, హెలెన్.
ప్యాలెస్ - హైద్రాబాద్ అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30. ఆటలు: 6-30, 9-30
మరియు అశోక్ - నిజామాబాద్
—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
శంకర్ మూవీస్:
ఏక్ థా అలీబాబ
(కొంతభాగం ఈస్ట్‌మన్ కలర్)
తా॥ దారాసింగ్, నిమి, హెలెన్, హీరాలాల్, సైగల్ జోగేంద్రసింగ్.
రాయల్ హైద్రాబాద్ కృష్ణా హైద్రాబాద్ నటరాజ్ సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
మరియు సింధ్ - జహీరాబాద్ హబీబ్ - నాందేడ్
—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

శ్రీ కృష్ణసాయి ఫిల్మ్స్
పెంచిన ప్రేమ
కమల్ హైద్రాబాద్ అంజలా సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 | 2 ఆటలు: 6-0, 9-30

6 వ సంయుక్త వారం
నిర్మల్ ప్రొడక్షన్స్ (మద్రాస్)
ప్యార్ కియా తో డర్నా క్యా

తా: పద్మిణీకపూర్, బి. సరోజాదేవి.
నిర్మాణం: మరియు దర్శకత్వం: బి. ఎస్. రంగా
సంగీతం: రవి పాటలు: షకీల్
నౌరంగ్ - హైద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30.
మనోహర్ - సికింద్రాబాద్
ఆటలు: 6-30, 9-30.
మరియు మోహన్ - బౌరంగాబాద్
విజయ - లాతూర్
ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండరు నోటీస్

ఈ దిగువ కట్టడపుపనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి, ప్రసిద్ధిపహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానముగాగల మెదక్ సర్కిల్ పి.డబ్ల్యు.డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారికి స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	పనుల పేర్లు	అగ్రిమెంట్ కంట్రాక్ట్ పద్ధతి	బయానా ధనం మొత్తం	బాండ్ వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది	టెండరుకొరకు పత్రము స్వీకరించు తేది
	మహబూబ్‌నగర్ జిల్లాలో (NH 7) హైద్రాబాద్ కర్నూల్ రోడ్డుపై వంతెనల నిర్మాణము.		రు.	రు.		రు.		1-12-1968	17-12-1968
1.	మైలు 69/2 లో	L. S.	10,625/-	10,625/-	12 నెలలు	35.70	20-12-1968	నుండి	
2.	మైలు 69/7 లో	,,	2,350/-	2,350/-	,,	20.40	,,	18-12-1968	,,
3.	మైలు 76/8 లో	,,	10,050/-	10,050/-	,,	35.70	,,	వరకు	,,
4.	మైలు 80/7 లో	,,	18,200/-	18,200/-	,,	48.86	,,	,,	,,
		—మొత్తం.	41,225/-	41,225/-		135.66			

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరుపత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకము పన్నుతోసహా రొక్కంగా చెల్లించి పైన వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 10-30 గంటలనుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

గమనిక: 1. టెండర్లు ఇవ్వకోరువారు టెండరు షెడ్యూలుతోపాటు యివ్వబడిన డిజైను మరియు ప్లానుల ప్రకారమైన లేక తమ స్వంత డిజైనుల ప్రకారమైన టెండరు యివ్వవచ్చును.

2. తమ స్వంత డిజైనులతో టెండరు ఇవ్వకోరువారి బిలుకై డిజైనుకు అవసరమైన వివరములు టెండర్ షెడ్యూలుతోపాటు యివ్వబడును. తమ స్వంత డిజైను ప్రకారము టెండరు యివ్వదలచినచో పని క్వాంటిటీలు (Quantities) (మొత్తాలు) మొదలగునవి షెడ్యూల్ "ఎ" ప్రకారం యివ్వవలయును.

3. టెండరు యిచ్చువారు నాల్గు వంతెనలకు ఒకటే పనిగా లేక వాటిలో ఒక దానికైన లేక నాల్గింటిలో ఎన్నిటికైన టెండరు ఇవ్వవచ్చును. ప్రతి సందర్భములో పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి పన్నెండు మాసములే యుండగలదు.

4. టెండర్లు ఒక పనికిగాని లేక అంతకన్న యెక్కువ పనులకుగాని యిచ్చిన యెడల బయానా డబ్బును సెక్యూరిటీ డిపాజిటును టెండరు పత్రముల వెలను ప్రతి వంతెనకు ఎదురుగా చూపింపబడిన డబ్బు ప్రకారం చెల్లించవలయును. అన్ని వంతెనలను ఒక్కటిగా భావించి టెండరు యిచ్చినచో పైన చూపించిన మొత్తం డబ్బును చెల్లించవలయును.

ఎం. బషీరుద్దీన్ అహమద్ ఖాన్

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. మెదకు సర్కిల్, హెడ్‌క్వార్టర్స్, హైద్రాబాదు.

వెంటనే చందాదారులు కాండి!

సచిత్ర వక్ష పత్రిక

సోవియట్ భూమి

భారత - సోవియట్ స్నేహ పత్రిక

ఇంగ్లీషులోను, 12 భారతీయ భాషలలోను, నేపాలీలోను వెలువడుతున్నది.

1963 నవంబర్ 1 నుండి

ప్రత్యేకపుతగ్గింపురేట్లు

	భారతీయ భాషలు & నేపాలీ	ఇంగ్లీషులో వెలువడే 'సోవియట్ ల్యాండ్'కు
సంచికలకు		
ఏడాదికిచందా	రు. 4.00	రు. 5.00
రెండేళ్లకు..	6.00	7.50
మూడేళ్లకు..	8.00	10.00
విడిప్రతి	25 న.పై	40 న.పై



ఉచితంగా ... వస్తున్న ... క్యాలెండరు, ఇతర ఆకర్షణీయమైన కానుకలను పొందండి

మీ ఏజెంటు ద్వారాకానీ, నేరుగా మాకు కానీ చందా కట్టండి:

మద్రాసులోని సోవియట్ దేశపు కాన్సులేట్ జనరల్ కార్యాలయ సమాచార శాఖ

22 విజయ రాఘవాచారి రోడ్డు, త్యాగరాయనగరం, మద్రాసు - 17.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ముషీరాబాద్ స్టోర్స్‌నందు 1963 నవంబర్ 22 శుక్రవారం, 23 శనివారములలోను మరియు

విజయవాడ బస్ డిపోవద్ద 1963 నవంబర్ 25 సోమవారం,
ఏలూరు డిపోవద్ద 1963 నవంబర్ 26 మంగళవారం,
గుంటూరు డిపోవద్ద 1963 నవంబర్ 27 బుధవారములలో

ఉదయం 9-0 గంటలకు స్టోర్స్ వస్తువుల వేలం వేయబడును.

వందలాది టైర్లు 900×20 మరియు 625×20 మరియు ఇతర సైజులలో ఫ్లాప్స్, ట్యూబులు, వందలాది ఖాళీ పీపాలు, వందలాది బ్యాటరీ స్క్రాప్ 6 మరియు 12 వోల్ట్సులో, టన్నులలో స్క్రాప్ స్ప్రింగ్ బ్లేడ్స్, టన్నులలో అల్యూమినం స్క్రాప్, ఎమ్. ఎస్. స్క్రాప్, బ్రాస్ అండ్ అల్యూమినం బోరింగ్స్, బ్రేక్ డ్రమ్స్‌తో పాతమోటారుభాగములు, నట్లకములు, పాప్పుస్ పెద్ద మొత్తములోగల జాజిచెక్క స్క్రాప్, దర్దీకాగితం పరికరములు, వాహనములు, గ్లాసులు, పెర్స్‌పెక్స్‌షీట్లు, హాల్ రిఫ్ కార్డులు విప్పబడిన బస్సు బాడీలు అనేక రకముల ఇతర వస్తువులు గలవు. వేలమునకు 4 రోజులు ముందుగా ప్రదేశములలో తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్-(ఆం. ప్ర.)
ఫోన్: 44111.

22-11-63 శుక్రవారం మ॥ 12-0 కు

గొప్ప విడుదల

హృదయాలను కలచివేసే మహోజ్వల కుటుంబగాథా చిత్రం.

ఆర్. ఆర్. పిక్చర్స్ వారి

మంచి చెడు

దర్శకత్వం: రామన్న

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, నాగభూషణం, టి. ఆర్. రాజకుమారి, పద్మనాభం, పుష్పవల్లి, రమణమూర్తి, ఛాయాదేవి.

దర్శకత్వం: రామన్న.
సంగీతం: విశ్వనాథం, రామమూర్తి

ప్రభాత్ - హైదరాబాద్ మరియు మార్కండేయ వరంగల్
మనోహర్ - సికింద్రాబాద్ మోహన్ నిజామాబాద్.

—విజయ విడుదల.

భువనగిరి పంచాయతీ సమితి సమావేశం

భువనగిరి, నవం 19

భువనగిరి పంచాయతీ సమితి సర్వ సభ్య సమావేశం పంచాయతీ సమితి అధ్యక్షులయిన శ్రీ తుమ్మల వెంకట పాపిరెడ్డి అధ్యక్షతనజరిగినది. ప్రభుత్వ అధికార్లు సమితిసభ్యులు సమావేశమునకు హాజరయినారు. పంచాయతీలనే పన్నులను బకాయపడకుండా వసూళ్లు చేయడం గ్రామాలలో వలంటీరు దళాలలో సభ్యులను అధికంగా చేర్పించడము సమావేశముల జర్పడం-గ్రామ పేదరైతులకు సబ్సిడిలావులు- మరియు ఎరువులు, పశువుల కొరకు ఋణములు యిచ్చుటకు మొదలయిన విషయాలను చర్చించి తీర్మానాలు చేశారు. సభ్యులకు వి. సి. ఓ. చేనీటివిందు చేశారు.

మూడు గుడిసెల దగ్ధం

భువనగిరి గంజ్ గుట్టక్రింది వార్డులో 100 పూరి గుడిసెలు కలవు. ఈనెల 16వతేదీ ఉదయము 9 గంటలకు ఒక గుడిసెకు నిప్పంటుకొని దాని ప్రక్కనవున్న 2 గుడిసెలు కూడా పూర్తిగా తగులబడిపోయినవి, ప్రజలు మంటలు చల్లార్చక పోయినట్లయితే నూరు కుటుంబములు నిల్వ నీడ లేని వారలగుదురు. ఆవార్డులో వున్న గుడిసెలు దగ్గరగా ఉండుటమువలన అగ్ని ప్రమాదములకు గురిఅగుచున్నారు. ఆ ఇరుకు ప్రదేశము నుండి వారలను వైశేస్థలమునకు మార్చి అగ్ని ప్రమాదమునకు గురికాకుండా ప్రభుత్వము సహాయపడ వలయును.

టపాకాయల ప్రమాదంలో బాలునికి గాయాలు

ఈనెల 14న భువనగిరి కోమటి వార్డులో మంచాల మల్లేశం కుమారుడు టపాకాయలను చొక్కా జేబులో భద్రపర్చగా జేబులోని టపాకాయలు పేలటంవలన ఖర్చివాని శరీరము కాలినది. కాని ప్రాణాపాయము యేమి జరుగలేదు.

ఈ ప్రమాదం తప్ప భువనగిరిలో దీపావళిపండుగ ప్రజలు ప్రశాంతముగా జరుపుకొనిరి.

వేములవాడలో బాలల దినోత్సవము

వేములవాడ, నవం 19

14 నవంబర్ 1963 నెహ్రూ జన్మదినోత్సవం సందర్భమున వేములవాడ పంచాయతీసమితి ఆధ్వర్యమున కొన్ని కార్యక్రమములు జరుపనైనది. ఉదయమున బడిపిల్లలందరు ఊరేగింపు చేసిరి. తదుపరి అందరు భీమాలయము వద్ద సమావేశమైరి. వారికి క్షీరము గ్రోలింపబడెను. పరిశుభ్రముగా వచ్చిన పిల్లలకు బహుమతులు ఇవ్వనైనది. పిల్లలు తయారుచేసిన సామగ్రులతో ఒక "వస్తు ప్రదర్శనము" ఏర్పాటు చేయనైనది. బ్లాకుడెవెలప్‌మెంటు ఆఫీసర్ గారు "బాల విజ్ఞాన జ్యోతి" ఆవిష్కరించిరి.

మధ్యాహ్నము ఒక శిశు ప్రదర్శనము ఏర్పాటుచేసిరి. పిల్లలకు పెక్కు ఆటల పోటీలుకూడా ఏర్పాటు చేయనైనది. నెగ్గినవారందరికి, ఆదినము బి.డి.ఓ శ్రీయుత భీమరావుగారి అధ్యక్షతన, ఒక సమావేశంలో శ్రీ యుత భగవంతరావుగారు బహుమతుల ప్రధానము చేసిరి. రాత్రివేళ ఒక వినోద కార్యక్రమమునకు పిల్లలచే ఏర్పాటు చేయనైనది.

భారత సాంస్కృతిక ఉత్సవాలు

పశ్చిమ బెర్లిన్, నవం 19

ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన పారిశ్రామిక ప్రదర్శనంలో ఏర్పాటైన భారత సాంస్కృతిక వారోత్సవము ఆకర్షణీయంగా వుంది. బెర్లిన్ భారత సంఘవారు దీనిని నిర్వహించారు. వేలది కొలదిమంది ఈ కార్యక్రమాలను చూచి ఆనందించారు.

ప్రఖ్యాత భారత సితార్ విద్వాంసుడు రవిశంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని తన రాగాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. జవేరి సోదరీమణులు తమ మణిపురి నృత్యాలలో బెర్లిన్ వాసులకు భారత నృత్యరీతులను ప్రథమంగా పరిచయం చేశారు "రాధా-కృష్ణ" డాక్యుమెంటరీ పెక్కుమందిని ఆకర్షించింది. సత్యజిత్ రాయ్ తీసిన "అపూరుసంసారు" చిత్రంకూడా ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నది, ఈ సాంస్కృతిక కార్యక్రమాలపాలు పశ్చిమ జర్మనీలోని భారత రాయబారి అండ్ పి. ఎ. మీనన్ పశ్చిమ బెర్లిన్ మేయరు విల్లీ బ్రాంటీల అధ్వర్యాన జరిగాయి.

[యు.పి.యస్.]

—....

(మొదటి పేజీ తరువాయి)

విమానాశ్రయాధికారులుగానీ పోలీసులుగానీ వాల్కాట్‌ను పోకుండా నిరోధించజాలరనీ శ్రీ రాజబహద్దర్ చెప్పగా శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ ఇదంతా కేవలం "అర్థరహితం" అని విమర్శించారు. వాల్కాట్ పత్తా ఈ నాటికీ తెలియరాలేదనీ ఆతనిపై సర్ విమానమ్మోమాత్రము ఇజాయిల్ లో ఉందనీ శ్రీరాజబహద్దర్ పేర్కొనగా సభలో నవ్వులు వినిపించాయి.

బాలల దినోత్సవ సందర్భంగా 14వ తేదీన ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన బాలల మేళాకు గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

మలేసియా, ఇండోనీషియాల మధ్యరాజీకి జపాన్ విదేశాంగ ఉపమంత్రి కృషి

కౌలాలంపూరు, నవం 19

మలేసియా ప్రధాన మంత్రి తునుకు అబ్దుల్ రహమాన్ మరియు ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నోల మధ్య రాజీకుదర్చడానికే తన ప్రస్తుత ఆగ్నేయాసియా పర్యటన ఉద్దేశ్యమని జపాన్ విదేశాంగశాఖ ఉపమంత్రి టకియో బడా నేడిక్కడ సూచించారు.

మలేసియా మరియు ఇండోనీషియా మధ్య సంధానకర్తగా తాను ప్రయత్నాలు చేస్తానని, తాయిలాండ్, విదేశాంగమంత్రి శ్రీ థోమస్ మలేసియా మరియు ఫిలిప్పైన్స్ మధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నిస్తారని ఆయన చెప్పారు.

జకార్తాలో జపాన్ రాయబారిగా శ్రీ బడా పనిచేయడంవల్ల పెసిడెంట్ సోకర్నోకు, విదేశాంగమంత్రి సుబాండ్రియోకుసన్ని హితమిత్రుడుగా పేర్కొనబడుతున్నాడు.—....

తటస్థరాజ్యాల సమావేశానికి ఇండియా ఆహ్వానం

న్యూఢిల్లీ, నవంబరు 19

వచ్చే సంవత్సరం తటస్థ రాజ్యాల సమావేశాన్ని జరుపదలచడాన్ని భారత ప్రభుత్వం ఆహ్వానిస్తున్నదని ఇట్టి సమావేశములో పాల్గొనడానికి భారత ప్రభుత్వం సిద్ధమేనని విదేశవ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మి మీనన్ నేడు రాజ్యసభలో తెలిపారు.

—....

నూనెశుద్ధి కర్మాగారంలో ప్రేలుడు

మెక్సికో సిటి, నవం 19

ఉత్తర మెక్సికో పట్టణంలోని నూనె శుద్ధి కర్మాగారంలో జరిగిన ప్రేలుడు వల్ల పలువురు మరణించారని తెలుస్తున్నది.

జంటనగరాలలో పెరటితోటల ప్రోత్సాహ పథకం

ఉచితముగా విత్తనాలు, మందుల సప్లయి

హైదరాబాద్, నవంబరు 19

హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో పెరటితోటల పెంపకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈయేడాది ఒక పథకాన్ని రూపొందించింది. తమ తమ పెరటితోటలలో సాధ్యమైనంత ఎక్కువగా తమకు కావలసిన కాయగూరలను పండించడానికి, తద్వారా అధికాహారోత్పత్తికి కారణమైజాతీయ అవాంతర పరిస్థితిలో దేశసంసిద్ధతలో సహాయపడేందుకై ఉత్సాహముగా పాల్గొనేటట్టు ప్రజలను ప్రోత్సహించడమే యీపథకము ముఖ్యోద్దేశం.

ఈ ప్రయత్నము ఫలప్రదము కావడానికి ప్రతిపెరటి తోటకు ఉచితంగా 1రూ. ఖరీదుచేసే విత్తనాలను, మొక్కలను, 2రూ. ఖరీదుచేసే క్రిమిసంహారక మందులను, ఉచితసలహాలను వ్యవసాయశాఖ అందజేస్తుంది. ఈ పథకాన్ని వినియోగించుకోదలచినవారు తండ్రిపేరును తెలియబరుస్తూ అభ్యర్థి పూర్తి పేరు, పెరటితోట పెంచదలచుకున్న ప్రదేశపు అడ్రెసు, స్థల వైశాల్యము వివరాలు తెలుపుతూ వ్యవసాయశాఖకు దరఖాస్తుపెట్టుకోవాలి.

—....

అల్జీరియా, మొరాక్కో వివాదం

అడ్‌హాక్ మధ్యవర్తిత్వ సంఘం ఏర్పాటుకు నిర్ణయం

అడిస్‌అబాబా, నవం 19

అల్జీరియా, మొరాక్కో సరిహద్దు వివాదంపై ఒక అడ్‌హాక్ మధ్యవర్తిత్వ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి 22 స్వతంత్ర ఆఫ్రికా దేశాలు నిర్ణయించాయి.

ఉద్రేకం — ఉత్సాహం

వినోదం కొరకు కమల సర్కస్ చూడండి.

కమల సర్కస్

ప్రతిరోజు 2 ఆటలు: 6-30, 9-30
శుక్రవారం 3 ఆటలు: 3-0, 6-30, 9-30
శని, ఆది 4 ఆటలు: 10-30, 3-0, 6-30, 9-30



ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ - హైద్రాబాద్-ఆం.ప్ర.

ఆదివారం సా॥ 3-0, 6-30 ఆటలు తప్ప మిగతా రోజులలో సర్కస్ కూపన్లు కలిగిన విద్యార్థులకు మిల్లు, ఫ్యాక్టరీ వర్కర్లకు ప్రత్యేక తగ్గింపు

గ్యాలరీ మినహా మిగతా అన్ని తరగతులకు ఉ॥ 9-00 నుండి, 12-00 వరకు అడ్వాన్సు బుకింగ్.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad A.P.

సాలార్ జంగ్ మ్యూజియం

హైదరాబాద్ (ఆం. ప్ర.)

టెండర్ నోటీసు

సాలార్ జంగ్ మ్యూజియం 4వ తరగతి ఉద్యోగులకు దుస్తుల సప్లయికి 15-12-1963 సా॥ 4-30 గం॥ దిగువ సంతకం చేసిన వారికే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుదారు వస్త్రం ఖరీదు, కుట్టు, ఇతర ఖర్చులతోసహా రేట్లు పేర్కొనవలెను. వస్త్రపు నమూనాలతో టెండర్లు సీల్డు కవరులోవుంచి "దుస్తుల సప్లయికి కోటేషన్" అని పేర్కొని పంపవలెను. కోరబడిన పరిమాణముల వివరములు 25-11-1963 తరువాత ఆఫీసు వేళలలో ఎప్పుడైనా కార్యాలయం నుండి పొందవచ్చును. పని యొక్క అంచనా విలువ రు. 6,000/-, దుస్తుల టెండర్ కొరకు కోరబడిన డిపాజిట్ వైకము రు. 150/- నగదులో అకౌంట్స్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాలార్ జంగ్ మ్యూజియంకు చెల్లించి రసీదు టెండరువెంట జతపరుచవలెను. లేక కోరబడిన మొత్తమునకు అకౌంట్స్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ పేర బ్యాంక్ డ్రాఫ్టు బ్రాంచి టెండర్ వెంట జతపరుచవలెను. హాజరయిన టెండరుదార్ల సమక్షములో 15-12-1963 సా॥ 5-0 గం॥ టెండర్లు తెరువబడును. ఏ టెండరయినా పూర్తిగాకాని లేక కొంత భాగముగాకాని నిరాకరించుట లేక అంగీకరించుటకు సాలార్ జంగ్ మ్యూజియం బోర్డు ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌కు హక్కుగలదు.

(సం) వి. ఎల్. దేవ్‌కర్
డైరెక్టర్.

22వ తేదీ శుక్రవారం సా॥ 3-30కు విడుదల

రూప్ కళా పిక్చర్స్ సమర్పించు:

కణ్ కణ్‌మే భగ్‌వాన్

తా॥ అనితాగుహ, మహిపాల్.

నిర్మాత: మహిపతిషా
సంగీతం: పండిట్ శివరాం

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ

రాయల్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
-మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

రేపు సా॥ 5-30 గం॥ ప్రారంభం

ఎమ్. జి. ఎమ్స్:

బెస్టార్

(టెక్నికలర్)

జి యా- మల్లేపల్లి

రేపు 2 ఆటలు: 5-30, 9-30.
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 2-0, 6-0, 10-0 గం॥

నోటీసు

నా క్లయింటగు శ్రీ బి. మురళీధర్ వ॥ లక్ష్మీనారాయణ, సా॥ గౌలీగూడ, హైదరాబాద్ గారు శ్రీ మామన్‌లాల్ వ॥ పన్నాలాల్. సా॥ దేవిడి మామాజమీలా హైదరాబాద్ గారి నుండి వారి స్వార్జితమైన స్వాధీనానుభవములో కిరాయదార్ల ద్వారా నున్న ఇండ్లను నెం. 15-3-216, 15-3-241 మరియు 15-3-242 గలిగి గౌలీగూడ, గుల్బల్‌గూడ హైదరాబాద్‌లో నున్న ఇండ్లను కొనదలిచ్చియుంచి అడ్వాన్సు కూడా ఇచ్చి వున్నారు. కావున ఈ అమ్మకమును గురించి ఎట్టి వారికైనా ఎలాంటి ఆక్షేపణలున్నా ఈ క్రింది అడ్రసుకు వారమురోజుల లోపల వచ్చి అట్టి ఆక్షేపణలకుఆధారమగు కాగితములను చూపించి పరిష్కారము చేసికొనవలయును. ఆ విమ్మట ఎలాంటి ఆక్షేపణలున్నా అవి చెల్లనేరవు.

ఎల్. కె. శ్రీనివాసరావు
బి. ఎ. బి. ఎల్.
అడ్వొకేట్
4-5-485 సుల్తాన్ బజార్
హైదరాబాద్-1.
తేది 18-11-1963.

డాక్టర్ల సలహాపై జాగ్రత్తతో

కండ్ల జోళ్ళు

తయారు చేయబడియున్నవి.



అందమైన ఫ్రేములతోగల అధునాతన స్టాకు ఇప్పుడే వచ్చినది.

హార్డీ అండ్ కంపెనీ
124 మహాత్మాగాంధీరోడ్,
సికింద్రాబాద్ ఫోన్: 78116

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండర్ నోటీసు

దిగువ పేర్కొన్నపనికై రిజిష్టరైన P W D కంట్రాక్టర్ల నుండి మరియు పేరుపొందిన సంస్థల నుండి సీలువేయబడిన టెండర్లను 18-12-1963 తేది సాయంత్రము 3-30 గంటలవరకు స్వీకరింపబడును. మరియు దిగువ సంతకము చేసినవారిచే అదేరోజు సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును.

పని పేరు	ధరావతు మొత్తము 2½%	అదనపు ధరావతు మొత్తము 2½%	టెండర్ పత్రముల ఖరీదు	కంట్రాక్ట్ స్వభావము	పని పూర్తి చేయవలసిన కాలము
పబ్లిక్ గార్డన్ వద్దగల హైదరాబాదు పురాతన వస్తు ప్రదర్శనశాల పరిసరమున కంటెంపరరీ ఆర్టు పెవిలియన్ నిర్మాణము- హైదరాబాదు	రు. 3,125-00	రు. 3,125-00	రు. 48-00	L. S.	9 నెలలు

1. టెండర్ పత్రములు, షెడ్యూల్లు మొ॥ పత్రములు 11-12-1963 తేది నుండి, పైన పేర్కొన్న టెండర్ పత్రముల ఖరీదును నగదురూపమున ఎగ్జిక్యూటివ్ ఇంజినీయర్, పి. వి. శాఖ స్పెషల్ డివిజన్ నెం. 1 కార్యాలయములో చెల్లించి, రసీదునుపొంది దానినే దిగువ సంతకముచేసిన వారి కార్యాలయములో దాఖల్ చేసికొని పొందవచ్చును.
2. టెండర్ కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు ఆఖరుతేది 10-12-1963 మరియు దరఖాస్తులు 10-12-1963 తేది తరువాత సాధారణముగా చెల్లనేరవు.

Sd/- (యం. రేఘుమాధవరావు)
సూపరింటెండింగ్ ఇంజినీయర్ పి. డబ్ల్యు. డి.
హెడ్ క్వార్టర్ సర్కిల్, హైదరాబాదు- (ఆం. ప్ర.)